మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర సంపుటి : 08 సంచిక : 177 గురువారం 25 - 12 - 2025 పేజీలు: 8 వెల: 4

## ఏపీఎస్ఆర్టీసీకి పచ్చ విప్లవం




2లో..

# టీడీపీ బలోపేతమే లక్ష్యం

**- కర్నూలు జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన గుడిసె కృష్ణమ్మ**

మనగళం, కర్నూలు సిటీ : టీడీపీ బలోపేతమే లక్ష్యమని, ఆ దిశగా అందరి సహకారంతో ముందుకు సాగుతానని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం గుడిసె కృష్ణమ్మ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఘనంగా సాగింది. అదేవిధంగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పూల నాగరాజు బాధ్యతలు స్వీకరించారు. ముందుగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కా రెడ్డి.... గుడిసె కృష్ణమ్మకు బాధ్యతలు అప్పగించారు. మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు



జిల్లా మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, నాయకులు కేవీ సుబ్బారెడ్డి తదితరులు గుడిసె కృష్ణమ్మతోపాటు పూల నాగరాజుకు అభినందనలు తెలిపారు. ఇరువురికి బొకేలు అందజేసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం పాలకుర్తి తిక్కా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గుడిసె కృష్ణమ్మ మాట్లాడారు. ఓ పక్క భయం... మరోపక్క సంతోషం ఉన్న పరిస్థితి అని, టీడీపీ పెద్దల సహకారంతో పార్టీ బలోపేతానికి అంకిత భావంతో కృషి చేస్తానని పేర్కొన్నారు. తండ్రి సమానులైన సీఎం చంద్రబాబు సహకారం మరువలేనదని, సీఎం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలుబెట్టుకుంటానని చెప్పారు. టీడీపీ ప్రాణంగా.... కార్యకర్తలు, నాయకులు కుటుంబ సభ్యులుగా పార్టీ బలోపేతమే



లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేష్, స్థానికి నేతలకు ఈ సందర్భంగా గుడిసె కృష్ణమ్మ కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పూల నాగరాజు అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కర్నూలు జిల్లా అధ్యక్ష పదవి బీసీ కి ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. తెలుగుదేశం పార్టీలోనే బీసీ లు, మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. కృష్ణమ్మ అధ్యక్తన జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆకాంక్షించారు.





## ఈక్వెస్ట్రియన్ ఈవెంటింగ్‌లో
# భారతానికి సిల్వర్

**- ఏషియన్ ఛాంపియన్‌షిప్‌లో దేశానికి గౌరవం**
**- సీఎం చంద్రబాబును కలిసిన శశాంక్ కనుమూరి**

మన గళం, అమరావతి : థాయ్ పోలో క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈవెంటింగ్ ఏషియన్ ఛాంపియన్ షిప్–2025లో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించి ఈక్వెస్ట్రియన్ ఈవెంటింగ్ క్రీడలో సిల్వర్ మెడల్ సాధించిన భీమవరం వాసి శశాంక్ కనుమూరి నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిశారు. అంతర్జాతీయ వేదికపై రాష్ట్రానికి, దేశానికి గౌరవం తీసుకొచ్చినందుకు ఈ భేటీ ప్రత్యేకంగా నిలిచింది. గుర్రాలతో హర్డిల్స్ దాటి, నిర్దిష్ట మార్గాన్ని సమయపాలనతో పూర్తి చేసే ఈక్వెస్ట్రియన్ ఈవెంటింగ్‌లో తనకు పదేళ్ల అనుభవం ఉందని శశాంక్ ఈ సందర్భంగా తెలిపారు. కఠినమైన 2 లో..

# నో హెల్మెట్... నో పెట్రోల్

**- డిసెంబర్ 30 నుంచి అమలు**
**- కర్నూల్ ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్**



మనగళం, కర్నూలు క్రైం : రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పకడ్బందీగా చర్యలు చేపడుతున్నారు. హెల్మెట్ లేకుంటే పెట్రోల్ పోయకూడదని నిబంధనలు తీసుకొచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ నెల 30వ తేదీ నుంచి హెల్మెట్ లేకుంటే పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ 2 లో..

## సిబ్బంది వసతి గృహాలను పరిశీలించిన
# దేవదాయశాఖ కమిషనర్

మనగళం శ్రీశైలం : శ్రీశైలం ప్రాజెక్టుకాలనీలో దేవస్థానం నిర్మించిన సిబ్బంది వసతిగృహాలను దేవదాయశాఖ కమిషనర్ శ్రీ కె. రామచంద్రమోహన్ ఈ రోజు ( 24.12.2025) దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ వారు మాట్లాడుతూ వసతి గృహ సముదాయాలలో వెంటనే అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వాహనాల పార్కింగు కూడా తగు ఏర్పాట్లు ఉండాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ అంతర్గత రహదారులతో పాటు గృహ సముదాయంలో తగినంతగా వీధిలైట్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వసతిగృహాల పరిసరాలలో పచ్చదనం కోసం మొక్కలను నాటాలని ఆదేశించారు. ముఖ్యంగా కదంబం, బాదం, వేప మొదలైన చెట్లను నాటేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా వసతిగృహాల సముదాయం వద్ద చిన్న ఆలయాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని కూడా ఆదేశించారు.




కాగా మొత్తం 3 నమూనాలలో అనగా 1 బి.హెచ్. కె. స్మాల్, 1 బి.హెచ్. కె. బిగ్ మరియు 2 బి.హెచ్.కె బిగ్ పేర్లతో వీటిని దేవస్థానం నిర్మించింది. 1 బి.హెచ్.కె స్మాల్ నందు 108 గృహాలు, 1 బి. హెచ్. కె. బిగ్ నందు 108 గృహాలు, 2 బిహెచ్ కె నందు 81 గృహాలుగా మొత్తం 297 గృహాలు నిర్మించబడ్డాయి. ఈ పరిశీలనలో దేవదాయశాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ జి.వి.ఆర్.శేఖర్, దేవదాయశాఖ స్థపతి శ్రీ పి. పరమేశ్వరప్ప, దేవదాయశాఖ శిల్పవిభాగపు సలహాదారు శ్రీ ఎస్. సుందర్‌రాజన్, దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న
# పవన్ కల్యాణ్



**- ఇప్పటంలో నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లి పరామర్శ**

మన గళం, ఇప్పటం : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటంలో నివసిస్తున్న నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లి ఆమెను ఆత్మీయంగా 2 లో..

## ఇంజనీరింగ్ పనులు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను
# సమీక్షించిన దేవదాయశాఖ కమిషనర్

**- క్షేత్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి - సామాన్య భక్తుల సౌకర్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి**

మనగళం, శ్రీశైలం : శ్రీశైలక్షేత్రంలో రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీకనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ శ్రీ కె. రామచంద్రమోహన్ అన్నారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యాల కల్పన, క్షేత్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలను సమీక్షించి పలు ఆదేశాలు ఇచ్చారు. కమిషనర్ వారు ఈ రోజు (23.12. 2025) శ్రీశైల క్షేత్రానికి విచ్చేసి దేవస్థాన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. అదేవిధంగా ఈ సాయంకాలం పరిపాలనా కార్యాలయ భవనంలోని సమావేశమందిరంలో అన్ని విభాగాల అధిపతులు మరియు పర్యవేక్షకులతో సమావేశమై దేవస్థాన పరిపాలనా అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. ముఖ్యంగా సామాన్య భక్తులకు సదుపాయల కల్పనకై చేపట్టవలసిన అన్ని చర్యలను వెంటనే 2 లో..





## గుడిసె కృష్ణమ్మకు
# సన్మానం

మనగళం, కర్నూలు సిటీ : టీడీపీ కర్నూలు జిల్లా నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన గుడిసె కృష్ణమ్మను ఉమ్మడి కర్నూలు జిల్లా, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల ఉపాధ్యక్షుడు మధుసూధన్ రావు బుధవారం ఘనంగా సన్మానించారు. కర్నూలు నరసింహారెడ్డి నగర్ లోని సుమన్ టీవీ స్టూడియోలో గుడిసె కృష్ణమ్మకు బొకే అందజేసి శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు.

# నో హెల్మెట్... నో పెట్రోల్

వేయరని కర్నూల్ ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాద సంబంధిత మరణాలను తగ్గించడానికి కర్నూలు ట్రాఫిక్ పోలీసులు 'నో హెల్మెట్‌నో పెట్రోల్' నియమాన్ని కఠినంగా అమలు చేస్తున్నామన్నారు. హెల్మెట్ లేకపోతే పెట్రోల్ లేదు" (నో హెల్మెట్... నో పెట్రోల్ ) అనే నిబంధనను కఠినంగా అమలు చేస్తున్నామన్నారు. ఇది రోడ్డు భద్రతను పెంచడానికి, హెల్మెట్ వాడకాన్ని ప్రోత్సహించడానికి, ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోకుండా నివారించడానికి ఉద్దేశించి కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని, ప్రజలు సహకరించాలని కోరారు. పెట్రోల్ బంకుల యాజమాన్యాలు ఈ నిబంధనలు పక్కగా అమలు చేయాలని, వాహనచోదకుల ప్రాణాలు కాపాడేందుకు సహకరించాలని కోరారు.

## ఈక్వెస్ట్రియన్ ఈవెంటింగ్‌లో భారతానికి సిల్వర్



శిక్షణ, క్రమశిక్షణ, గుర్రాలతో ఏర్పడిన అనుబంధమే తన విజయానికి బలమని చెప్పారు. ఈ విజయంపై ముఖ్యమంత్రి శశాంక్‌ను అభినందించారు. రాష్ట్రానికి పేరు తీసుకొచ్చిన క్రీడాకారుడిగా మరింతగా రాణించాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్ అంతర్జాతీయ పోటీల్లో మరిన్ని పతకాలు సాధించాలని ప్రోత్సహించారు. యువతకు శశాంక్ సాధించిన విజయం స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. అంతర్జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు ముందుండేలా అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈక్వెస్ట్రియన్ ఈవెంటింగ్ వంటి ప్రత్యేక క్రీడల్లోనూ రాష్ట్ర ప్రతిభ వెలుగులోకి వస్తుండటం గర్వకారణమని ఆయన వ్యాఖ్యానించారు.

## రుషికొండ ప్యాలెస్ వినియోగంపై కూటమి ప్రభుత్వం స్పష్టత



- ప్రజలకు ఉపయోగం-ప్రభుత్వానికి ఆదాయం లక్ష్యం
- సీఆర్‌జెడ్ నిబంధనల మేరకే నిర్ణయాలు
- డిసెంబర్ 28న తుది ప్రతిపాదనలు

మన గళం, అమరావతి : ప్రజలకు ఉపయోగపడేలా, ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా విశాఖపట్నంలోని రుషికొండ ప్యాలెస్‌ను వినియోగించాలనే లక్ష్యంతో అమరావతి సచివాలయంలో మూడవ మంత్రివర్గ ఉపసంఘ భేటీ నిర్వహించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడకుండా, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే దిశగా ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చలు జరిపినట్లు ఆయన పేర్కొన్నారు. సీఆర్‌జెడ్ నిబంధనల ప్రకారం రుషికొండ పరిధిలోని మొత్తం 9 ఎకరాల్లో 7 ఎకరాల్లో నిర్మాణాలకు అవకాశం లేదని ఈ భేటీలో స్పష్టత వచ్చినట్లు మంత్రి వివరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 2 ఎకరాలు, అలాగే కొండపై నిర్మాణానికి అనుకూలంగా ఉన్న విస్తీర్ణాన్ని ఎలా సమర్థవంతంగా వినియోగించాలన్న అంశంపై అధికారులు, నిపుణులతో విస్తృతంగా చర్చలు జరిపినట్లు తెలిపారు. రుషికొండ ప్యాలెస్‌ను హాస్పిటాలిటీ రంగానికి అనుసంధానం చేస్తే ప్రభుత్వానికి దీర్ఘకాలికంగా స్థిర ఆదాయం వచ్చే అవకాశం ఉందని ఉపసంఘం అభిప్రాయపడినట్లు మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు. ఈ నేపథ్యంలో పలు ప్రముఖ సంస్థలు ముందుకొచ్చినప్పటికీ, వయబుల్‌గా ఉండే, చట్టబద్ధమైన, దీర్ఘకాల ప్రజా ప్రయోజనాలు కలిగిన ప్రాజెక్ట్‌కే ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.గతంలో పర్యాటక శాఖకు ఏటా ఆదాయం తెచ్చిన రిసార్ట్స్ స్థానంలో ప్యాలెస్ నిర్మాణం వల్ల ప్రభుత్వానికి ఆదాయం కోల్పోవడంతో పాటు నెలకు భారీ నిర్వహణ భారం పడిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇకపై అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డిసెంబర్ 28వ తేదీన మరోసారి సమావేశమై తుది ప్రతిపాదనలను ఖరారు చేసి, రాష్ట్ర కేబినెట్ ఆమోదానికి పంపిస్తామని తెలిపారు. రుషికొండ ప్యాలెస్‌ను ప్రజల సందర్శనకు ఉపయోగపడేలా, ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా వినియోగంలోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## ఇంజనీరింగ్ పనులు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను

# సమీక్షించిన దేవదాయశాఖ కమిషనర్

చేపట్టాలన్నారు. సామాన్య భక్తుడికి అధిక ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఆలయ నిర్వహణ ఉండాలన్నారు. క్షేత్రానికి విచ్చేసే ప్రతీ భక్తుడు సంపూర్ణంగా తన యాత్ర ఫలవంతమైందనే తృప్తి కల్పించాల్సిన బాధ్యత దేవస్థానం సిబ్బంది, అధికారులపై ఉందన్నారు. భక్తుల మనోభావాలను, వారి విశ్వాసాలను గౌరవిస్తుండాలన్నారు. ఈ ఉదయం ముందుగా దేవస్థానం అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సమీక్షలో ఇటీవల పూర్తయిన పనులు, ప్రస్తుతం చేపట్టిన పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనుల గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాత్కాలిక క్యూ కాంప్లెక్సు నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. మూడు మాసాలలోగా నిర్మాణ ప్రక్రియ ప్రారంభమయ్యేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాబోవు 30 సంవత్సరాలలో పెరిగే రద్దీని దృష్టిలో ఉంచుకుని శాశ్వత క్యూ కాంప్లెక్సు నిర్మాణ ప్రణాళిక ఉండాలన్నారు. అదేవిధంగా ఆలయముందుభాగంలో గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు గల ప్రధానవీధి సుందరీకరణకు, ప్రధానవీధిలో సాలుమండపాల



నిర్మాణానికి సంబంధించి కొన్ని సూచనలు చేశారు. వాటి నిర్మాణం కొరకు వెంటనే చర్యలను ప్రారంభించాలన్నారు. సామాన్య భక్తులకు వసతి కల్పించేందుకు గణేశసదనం వద్ద మరో సత్రనిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏటా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో విచ్చేసే శివదీక్షా భక్తుల సౌకర్యార్థం శివదీక్షా శిబిరాలలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.



అనంతరం ప్రధానాలయంలోని ప్రాచీన కట్టడాలను పరిశీలించారు. ఆలయంలోని నందిమండపం, వృద్ధమల్లికార్జునస్వామి ఆలయ ముఖమండపం, అమ్మవారి ఆలయ ప్రవేశద్వారమండపం పరిశీలించారు. అవసరమైతే వీటికి తగు మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలగకుండా ఈ మరమ్మతులు ఉండాలన్నారు. అమ్మవారి ఆలయంలో ఉత్తరం వైపున నిర్మించతలపెట్టిన ప్రాకార మండపం పనులు త్వరితంగా పూర్తి చేయాలన్నారు. ఆలయ మహాద్వారం ముందు ప్రస్తుతం ఉన్న రేకుల పైకప్పుస్థానంలో రాతి మండప నిర్మాణానికి ప్రతిపాదనలను రూపొందించాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగాను మరియు క్షేత్రసుందరీకరణకు క్షేత్రంలో విస్తృతంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. ముఖ్యంగా కదంబం, బిల్వం, రావి మొదలైన దేవతా వృక్షాలను అధికంగా నాటాలన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రధానమైన చోట్ల సుందరీకరణ మొక్కలను పెంచాలన్నారు. అదేవిధంగా అవకాశం ఉన్నచోట వర్టికల్ గార్డెన్లను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఆయా పరిపాలనాంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ముందు దేవస్థాన జమాఖర్చులను పరిశీలించారు. తరువాత దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాదవితరణ, గోసంరక్షణ,పరిపాలనా, ఆడిట్, అకౌంట్స్, ప్రసాదాలు, పారిశుద్ధ్యం మొదలైన అంశాలను సమీక్షించారు. ఇంకా వారు మాట్లాడుతూ భక్తుల సౌకర్యాల కల్పనలో భాగంగా శివసేవకుల స్వచ్ఛందసేవను విరివిగా వినియోగించుకోవాలన్నారు. స్వచ్ఛందసేవకులు ఆలయంలో ఆయా సేవలు అందించేందుకు దేవస్థాన వెబ్‌సైట్ నందు నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయాన్ని మరింతగా విస్తృత పరచాలన్నారు. శివసేవకుల స్వచ్ఛందసేవలను వినియోగించుకోవడం వలన భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించే వీలు కలుగుతుందన్నారు. ఆలయంలో క్యూలైన్ల నిర్వహణ, క్యూకాంప్లెక్సులో దర్శనం కోసం వేచి వున్న భక్తులకు మంచినీటి సరఫరా, అల్పాహార అందజేయుట, అన్నప్రసాదవితరణ మొదలైన చోట్ల శివసేవకుల సేవను వినియోగించుకోవాలన్నారు. స్వచ్ఛందసేవకు వచ్చే శివసేవకులకు శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుండాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ దేవస్థానంలో ప్రతి ఉద్యోగి కూడా నిబద్ధతతో , అంకితభావంతో విధులు నిర్వర్తించాలన్నారు. ఉద్యోగులు బాధ్యతాహితంగా విధులు నిర్వర్తిస్తూ జవాబుదారీతనాన్ని పెంపొందించుకోవాలన్నారు. పాలనాపరంగా పూర్తి పారదర్శకతను కలిగి ఉండాలన్నారు. భక్తులు ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయాన్ని వినియోగించుకునేవిధంగా ప్రోత్సహించాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన మరియు సమీక్షలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, దేవదాయశాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ జి.వి.ఆర్. శేఖర్, దేవదాయశాఖ స్థపతి శ్రీ పి. పరమేశ్వరప్ప, దేవదాయశాఖ శిల్పవిభాగపు సలహాదారు శ్రీ ఎస్. సుందర్‌రాజన్, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్

పలకరించారు. ఈ సందర్భంగా భావోద్వేగానికి గురైన నాగేశ్వరమ్మ పవన్ కల్యాణ్‌ను ఆశీర్వదిస్తూ, ఆయన ఐదుసార్లు ముఖ్యమంత్రి కావాలని కోరారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో రోడ్ల విస్తరణ పేరుతో ఇప్పటంలో పలువురు నివాసాలు కూల్చివేయబడిన విషయం తెలిసిందే. ఆ సమయంలో జనసేన కార్యకర్తల ఇళ్లను కూడా అధికారులు తొలగించడంతో తీవ్ర ఆవేదన వ్యక్తమైంది. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కారణంతోనే కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని ఈ చర్యలు జరిగాయనే ఆరోపణలు అప్పట్లో వినిపించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అప్పట్లో ఇప్పటంలో పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల అనంతరం మళ్లీ తమను కలుస్తానని హామీ ఇవ్వగా, నాగేశ్వరమ్మ స్వయంగా ఆయనను కోరిన విషయం అప్పట్లో చర్చనీయాంశమైంది. ఆ మాటను గుర్తు పెట్టుకుని, ఎన్నికల్లో గెలిచిన తరువాత ఆమె ఇంటికి వెళ్లడం విశేషంగా నిలిచింది.పవన్ కల్యాణ్ రావడంతో నాగేశ్వరమ్మ ఆయనను ఆప్యాయంగా స్వాగతించారు. పవన్ కూడా ఆమెను ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె అవసరాల కోసం రూ.50 వేల ఆర్థిక సహాయం, ఆమె మనువడి చదువు కోసం మరో రూ.లక్ష అందించారు. వృద్ధురాలు



"నువ్వు ఐదుసార్లు ముఖ్యమంత్రి అవ్వాలి, నేను అది చూడాలి" అని ఆకాంక్ష వ్యక్తం చేయడంతో అక్కడున్నవారంతా చిరునవ్వులు చిందించారు.

# ఏపీఎస్‌ఆర్టీసీకి పచ్చ విప్లవం

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏపీఎస్‌ఆర్టీసీ పర్యావరణ హిత రవాణా దిశగా కీలక అడుగు వేసింది. ఇకపై సంస్థలోకి వచ్చే అన్ని కొత్త విద్యుత్ బస్సులు, పల్లె వెలుగు బస్సులు సహా, పూర్తిగా ఎయిర్‌కండిషన్ సౌకర్యంతో అందుబాటులోకి రానున్నాయి. ప్రయాణికులకు మరింత సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 1450 విద్యుత్ బస్సులను కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించింది. దీంతో నగరాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఆధునిక, కాలుష్య రహిత రవాణా సేవలు విస్తరించనున్నాయి. ఈ చర్య ద్వారా ఇంధన వ్యయం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు గణనీయమైన తోడ్పాటు అందుతుందని ఆర్టీసీ వర్గాలు పేర్కొన్నాయి. గోదావరి జిల్లాల్లో త్వరలో నిర్వహించనున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని, అక్కడ విద్యుత్ బస్సుల కోసం వేగవంతమైన చార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. భక్తులు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ఈ ఏర్పాట్లు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది అలాగే వచ్చే ఐదేళ్లలో దశలవారీగా 8819 డీజిల్ బస్సులను తొలగించి, వాటి స్థానంలో విద్యుత్ మరియు సీఎన్‌జీ బస్సులను ప్రవేశపెట్టే ప్రణాళికను రాష్ట్రం అమలు చేయనుంది. 2030 నాటికి ఏపీఎస్‌ఆర్టీసీ ఫ్లీట్ మొత్తం విద్యుత్ మరియు సీఎన్‌జీ బస్సులుగా మార్చడమే తుది లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించింది. శుభ్రమైన ప్రయాణం, మెరుగైన సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ప్రజారవాణా




వ్యవస్థ నిర్మాణమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని అధికారులు స్పష్టం చేశారు. ఈ మార్పులు రాష్ట్ర ప్రజారవాణా రంగంలో ఒక చారిత్రక మైలురాయిగా నిలవనున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## టీడీపీ జిల్లా అధ్యక్షులు బోయ గుడిసె కృష్ణమ్మకు బివిఎస్ సంఘం అభినందన

**– బివిస్ రాష్ట్ర అధ్యక్షులు మరెల్లా అంజి.**

( ఆలూరు మనగళం ) : కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించి బోయ గుడిసె కృష్ణమ్మకు, ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, అభినందనలు తెలియజేసిన బోయ వాల్మీకి సమితి బివీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మారెల్లా అంజి. ఈ అంజి మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆదోని బోయ గుడిసె కృష్ణమ్మను కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులుగా నియమించినందుకు బోయ వాల్మీకి సమితి రాష్ట్ర కమిటీ తరుపున హర్షం వ్యక్తం చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని, రాష్ట్రంలో బోయ వాల్మీకులను ఎస్టీ హోదాలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీవీఎస్ రైతు



సంఘం జిల్లా అధ్యక్షులు చక్రల శ్రీను, ఆదోని టౌన్ అధ్యక్షుడు రాజేష్, పత్తికొండ మండల అధ్యక్షుడు కనకదిన్నె వీరన్న, ఎమ్మిగనూరు అధ్యక్షులు రాముడు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ మహాసభలు జయప్రదం చేయండి




మనగళం, కర్నూలు సిటీ : సీఐటీయూ 18వ మహాసభల జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పిఎస్ రాధాకృష్ణ పిలుపునిచ్చారు. విశాఖలో డిసెంబర్ 31 నుండి జనవరి 4వ వరకు మహాసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సూర్జీత్ భవన్ దగ్గర శ్రామిక ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. కళకారులు ఆలపించిన విప్లవ గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత విశాఖ మహానగరంలో మొట్టమొదటిగా జరుగుతున్న సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. ఇప్పటికే కార్మికుల పరిస్థితి ఇబ్బంది కరమైన పరిస్థితుల్లో ఉన్నదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలలో రద్దు చేస్తూ కార్మిక కోడ్లను అమలు చేస్తున్నామని ఈ సంవత్సరం నవంబర్ 21వ తేదీ నుండి కార్మిక కోడ్లు అమలు చేయడం వలన కార్మికులు బానిసలుగా మారే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి అంజిబాబు, ఓల్డ్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్, దేశాయి, విజయ, రామాంజనేయులు, ఆఫీస్ బేరర్స్ ఎం.రాజశేఖర్, మహమూద్, ఖాజాబాషా,నాగస్వాములు, నాగరాజు, కుమార్, కేవీపీఎస్ నగర అధ్యక్షులు రమణ, నాయకులు పర్వతయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

మనగళం, కర్నూలు క్రైం : రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశంలో మరలా ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్పీ విక్రాంత్ పాటిల్ కలిసి జిల్లా కలెక్టర్ డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్లాక్ స్పాట్స్ గా గుర్తించిన రహదారి ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగకుండా బ్యారికేడింగ్, రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్, ఇల్యూమినేషన్ లైటింగ్ ఏర్పాటు చేయాలని గత సమావేశంలో చెప్పామని గుర్తు చేశారు. అయితే నేషనల్ హై వే అనంతపురం స్ట్రెచ్ లో ఇంకా పనులు జరగలేదని, వెల్దుర్తి వరకు సైన్ బోర్డ్స్, ఇల్యూమినేషన్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ నేషనల్ హై వే అనంతపురం పిడి ని ఆదేశించారు. నేషనల్ హై వే స్ట్రెచ్ లలో మీడియన్స్ నిర్వహణ సరిగ్గా లేదని, మొక్కలను కట్ చేయకుండా అలాగే వదిలేశారని, మీడియన్స్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. అదే విధంగా పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్లలో బ్లైండ్ కర్వ్ లు ఉన్న చోట ఇంకా బుష్ క్లియరెన్స్, ఎండిపోయిన చెట్లు అలాగే ఉన్నాయని, మంత్రాలయం, కోసిగి ప్రాంతాలకు వెళ్లినప్పుడు గమనించానని, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఎస్ఈ లను ఆదేశించారు. ఎల్లమ్మ దేవాలయం దగ్గర జరుగుతున్న అప్రోచ్ రోడ్డు పనులను పూర్తి చేశారని, వాటికి సంబంధించిన బిటి రోడ్ పనులను కూడా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాళ్లదొడ్డి వద్ద రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి నిధులు మంజూరు అయినందున, పనులను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు. ఎన్ హెచ్ 340 సి కి సంబంధించి నందికొట్కూరు రోడ్డు లో చేపడుతున్న పనులను నెల రోజుల్లోపు పూర్తి చేయాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ, ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కిడ్స్ వరల్డ్




నుండి కలెక్టరేట్ కాంప్లెక్స్ వరకు చేపట్టనున్న రోడ్ విస్తరణ పనులను ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ నేషనల్ హై వే అనంతపురం స్ట్రెచ్ లో సైన్ బోర్డ్స్, ఇల్యూమినేషన్ లైటింగ్ వెంటనే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నేషనల్ హై వే అనంతపురం పిడి ని ఆదేశించారు. స్టేట్ హైవే అండ్ నేషనల్ హైవే అప్రోచ్ రోడ్ లకి సంబంధించి స్పీడ్ బ్రేకర్ లు వేసే పనులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, కర్నూల్ ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఆర్టీవో భరత్, ఎన్ హెచ్ కడప పిడి అశోక్ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, ఎన్ హెచ్ కర్నూలు, అనంతపురం పిడి తరుణ్ కుమార్, నేషనల్ హైవే ఎస్ డి సి సునీత, పంచాయతీ రాజ్ ఎస్ ఈ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 27న ఛలో రాజ్ భవన్

మనగళం, కర్నూలు సిటీ : కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మార్పును వ్యతిరేకిస్తూ 27 వ తేదీన ఛలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) జిల్లా అధ్యక్షుడు బి వీరశేఖర్, ప్రధాన కార్యదర్శి కె వి నారాయణ,వ్యవసాయ కార్మిక సంఘం(బీకేఎంయూ) జిల్లా అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి నబీరసూల్ సంయుక్తంగా ఒక ప్రకటన లో తెలియజేశారు. మన జిల్లాలో ప్రతి సంవత్సరం ఐదు నుండి పది లక్షల మంది వరకు వలసలు పోతున్నారన్నారు. గ్రామీణ పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్ లో బిల్లు పెడితే మన రాష్ట్ర లో ఉన్న అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల పార్లమెంటు సభ్యులు 25 మంది పోటీ పడి ఆమోదం చేయడం దుర్మార్గమన్నారు. కరోనా కాలంలో గ్రామీణ పేదలు, అన్నివర్గాల ప్రజలకు ఉపాధి చట్టం తిండి పెట్టిందని, గ్రామీణ పేదలకు వరంగా ఉన్న ఈ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జిల్లా నుండి అధిక సంఖ్యలో గ్రామీణ పేదలు ఛలో రాజ్ భవన్ కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు.

## గంజాయి సాగు చేస్తే శిక్షలు తప్పవు

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

మనగళం, కర్నూలు క్రైం : జిల్లాలో గంజాయి సాగుచేసినా, గంజాయితో పట్టుబడినా చట్ట ప్రకారం శిక్షలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో మాదకద్రవ్యాల నియంత్రణ కు సంబంధించి జిల్లా సమన్వయ కమిటీ (ఎన్కోర్డ్) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు అధికారుల ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా లో ఎక్కడా గంజాయి సాగు చేయకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయాల అగ్రికల్చర్ అసిస్టెంట్, హార్టికల్చర్ అసిస్టెంట్ లు గంజాయి సాగు పై గట్టి నిఘా ఉంచేలా చర్యలు తీసుకోవాలని, రైతు సేవా కేంద్రాలలో గంజాయి సాగు చేయడం చట్ట ప్రకారం నేరం అన్న విషయంపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మికి సూచించారు. కాలేజీలు, పాఠశాలల్లో మత్తు పదార్థాలను తీసుకోకూడదనే సందేశంతో హోర్డింగ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే 1972 టోల్ ఫ్రీ నెంబర్ గురించి ప్రచారం చేయాలని కాలేజీ యాజమాన్యాలకు సూచించారు. మత్తు పదార్థాల సేవనాన్ని గుర్తించే టెస్టింగ్ కిట్లను వెంటనే తెప్పించాలని జీజీహెచ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ సుధీర్ బాబు , జెడి అగ్రికల్చర్ వరలక్ష్మి, ఆర్టీసీ ఆర్ఎం వెంకటేశ్వర్లు, డిఎంహెచ్వో భాస్కర్, సీఈవో సెట్కూరు వేణుగోపాల్, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాధిక, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సబీహ పర్వీన్ , డి ఈ ఓ సుధాకర్ , లేబర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, క్లస్టర్ యూనివర్సిటీ డీన్ అక్తర్ భాను , మెప్మా పీడీ శ్రీనివాసులు, డి వి ఈ ఓ ,మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్లు, ఏ డి డ్రగ్స్ కంట్రోల్ , కర్నూలు మున్సిపల్ అధికారులు, ఈగల్ టీం సభ్యులు, కాలేజీల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెయిల్ అర్హత కలిగిన ఖైదీల విడుదలకు చర్యలు చేపట్టండి

**– కర్నూలు జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి లీల వెంకట శేషాద్రి**

మనగళం, కర్నూలు సిటీ : సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం, బెయిల్‌కు అర్హత కలిగిన అండర్ ట్రయల్ ఖైదీల విడుదలకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులకు కర్నూలు జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి లీల వెంకట శేషాద్రి సూచించారు. అండర్ ట్రయల్ ఖైదీల వివరాలను అండర్ ట్రయల్ ప్రిజనర్ కమిటీ (యూటీపీసీ) ముందు ఉంచి, విడుదలకు సంబంధించిన చర్యలు వేగవంతంగా చేపట్టాలని తెలిపారు. ఈ అంశంపై బుధవారం మధ్యాహ్నం లీల వెంకట శేషాద్రి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. కర్నూలు జిల్లా జైలు సూపరింటెండెంట్, అన్ని ఉప జైలు సూపరింటెండెంట్లు, జైలు విజిటింగ్ లాయర్లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సభ్యులతో సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ సటెన్డర్ కుమార్ అన్టిల్ వర్సెస్ సీబీఐ అండ్ అనెదర్ కేసులో అండర్ ట్రయల్ ఖైదీలు (యూటీపీఎస్) సంబంధించి జారీ చేసిన ఆదేశాల అమలుకు సవరించిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (రివైజ్డ్ ఎస్ఓపీ ) పై విస్తృతంగా చర్చించారు. ఏడు సంవత్సరాల కంటే తక్కువ శిక్షకు లోబడే నేరాలకు సంబంధించి రిమాండ్‌లో ఉన్న ఖైదీల విడుదలకు సంబంధించి సుప్రీం కోర్టు ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ఈ విషయంలో జైలు అధికారులు, జైలు విజిటింగ్ లాయర్లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్‌లు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. సవరించిన



ఎస్ఓపీని కచ్చితంగా అమలు చేయడం ద్వారా అండర్ ట్రయల్ ఖైదీల హక్కుల పరిరక్షణ కలుగుతుందన్నారు.

## స్పామ్ కాల్స్‌కు చెక్..

మనగళం, దేశవ్యాప్తంగా ఫోన్ వినియోగదారులను వేధిస్తున్న స్పామ్ కాల్స్, మోసపూరిత ఫోన్‌లకు చెక్ పెట్టేందుకు కేంద్ర టెలికాం నియంత్రణ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఇన్‌కమింగ్ కాల్ వచ్చినప్పుడు కేవలం ఫోన్ నంబర్ మాత్రమే కాకుండా, కాల్ చేసిన వ్యక్తి పేరు కూడా మొబైల్ స్క్రీన్‌పై స్పష్టంగా కనిపించే విధానాన్ని అమలు చేయనుంది. ఈ కొత్త వ్యవస్థ ద్వారా మోసగాళ్లు, నకిలీ కాల్స్‌ను సులభంగా గుర్తించే అవకాశం వినియోగదారులకు కలగనుంది. ఈ విధానం నెట్‌వర్క్ స్థాయిలో పనిచేస్తుంది. కాల్ వచ్చిన వెంటనే టెలికాం ఆపరేటర్ వద్ద ఉన్న కేవైసీ వివరాల ఆధారంగా కాలర్ పేరు తీసుకుని రిసీవర్ ఫోన్‌లో చూపించనుంది. అంటే ఎలాంటి అదనపు యాప్‌లు ఇన్‌స్టాల్ చేసుకోవాల్సిన అవసరం ఉండదు. ఇప్పటివరకు చాలామంది యూజర్లు థర్డ్ పార్టీ యాప్‌లపై ఆధారపడాల్సి వచ్చేది. అయితే కొత్త విధానంలో అధికారికంగా ధృవీకరించిన వివరాలే చూపించబడతాయి. ఇటీవలి కాలంలో బ్యాంకు అధికారులమని, పోలీసులమని, ప్రభుత్వ శాఖల పేర్లతో ఫోన్ చేసి ప్రజలను మోసం చేసే ఘటనలు భారీగా పెరిగాయి. డిజిటల్ అరెస్ట్, ఖాతాలు బ్లాక్ అవుతాయంటూ భయపెట్టి డబ్బులు దోచుకునే స్కామ్‌లు సాధారణమయ్యాయి. ఈ నేపథ్యంలోనే వినియోగదారుల భద్రతను పెంచేందుకు ఈ కొత్త సేవను తీసుకొచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. తెలియని నంబర్ నుంచి కాల్ వచ్చినా, పేరు కనిపిస్తే జాగ్రత్తగా స్పందించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

## కార్మికుల శ్రేయస్సే ఐఎన్ టీయూసీ ధ్యేయం

మనగళం, కర్నూలు సిటీ : కార్మికుల శ్రేయస్సే ఐఎన్ టీయూసీ ధ్యేయం అని జిల్లా అధ్యక్షుడు బి బతుకన్న తెలిపారు. బుధవారం ఐఎన్ టీయూసీ కార్యాలయంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ వీధిలైట్లు వేసే ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కార్మికుల సమావేశం సిటీ అధ్యక్షుడు రేపల్లె ప్రతాప్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకన్న మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్మికుల ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సిటీ అధ్యక్షుడు రేపల్లె ప్రతాప్, రేపల్లె సురేష్, రామాంజనేయులు మాట్లాడారు. ఐకమత్యమే మన బలమని, ఆ దిశగా కార్మికులు ఐక్యత చాటుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం బతుకన్న, రేపల్లె ప్రతాప్ ను కార్మికులు సన్మానించారు.



# గుండెపోటుతో వ్యక్తి మృతి

– టిడిపి మండల అధ్యక్షులు కాసింవలి పరామర్శ.. నందవరం డిసెంబర్ 24



మనగళం న్యూస్.. నందవరం మండల పరిధిలోని గుండెపోటుతో మాచాపురం గ్రామానికి చెందిన సప్పోగు వసంత్ రెండవ కుమారుడు క్రాంతికుమార్ మంగళవారం మరణించారు.క్రిస్మస్ పండుగకు మంగళవారం ఆయన సొంత గ్రామం మాచాపురం నికి వచ్చారు.రాత్రి 8 గంటల సమయంలో భోజనం చేసుకుని వాకింగ్ కోసం బయటికి వెళ్లి తిరిగి వస్తుండగా ఆయాసం ఎక్కువై గుండె నొప్పి వచ్చిందని కుటుంబ సభ్యులు తెలిపారు.కొద్ది సమయానికి ఛాతిలో నొప్పి ఉందని తెలపడంతో ఎమ్మిగనూరు ఆసుపత్రికి ఆటోలో బయలుదేరము,ప్రయాణం మార్గమధ్యంలో నొప్పి భరించలేక మరణించారన్నారు. కుటుంబ సభ్యులు తెలియజేశారు క్రాంతికుమార్ మరణ వార్త తెలుసుకున్న టిడిపి మండల అధ్యక్షులు ఖాసింవలి మాచాపురం గ్రామాన్ని చేరుకొని మృతదేహానికి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించరు.కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.టిడిపి యువ నాయకులు బడేసబ్ వలి ,గ్రామ అధ్యక్షులు రంజాన్, పేట సామేలు పేట సర్పంచ్ ఉదయ్ కుమార్ గౌడ్ ,నందవరం రహిమాన్ భాష,రఫీక్, సత్యారెడ్డి పాల్గొన్నారు.

# సమన్వయ సమావేశం



మనగళం శ్రీశైలం : శ్రీశైలమహాక్షేత్రంలో విచ్చలవిడిగా తిరుగుతున్న కోతులు మరియు వీధికుక్కల సమస్యను పరిష్కరించేందుకు ఈ రోజు ( 24.12.2025) దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ వెటిర్నరీ కౌన్సిల్ ప్రెసిడెంట్ డా. పి.వి. లక్ష్మయ్య, ఆ సంస్థ రిజిష్టార్ డా. ఎ. ఈశ్వరరావు, డా. జె.వి. రమణ, వైస్ ఛాన్సలర్ శ్రీ వెంకటేశ్వర వెటిర్నరీ విశ్వవిద్యాలయం, తిరుపతి, శ్రీ యన్. రాంబాబు, నంద్యాల డివిజనల్ పంచాయితీ ఆఫీసర్, శ్రీ సి.హెచ్ పెద్దయ్య, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసరు డా. అశోక్‌కుమార్, వెటిర్నరీ అసిస్టెంట్ సర్జన్, ఆత్మకూరు మరియు దేవస్థానం అధికారులు పాల్గొన్నారు. సమావేశ ప్రారంభంలో కార్యనిర్వహణాధికారివారి శ్రీ యం.శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీశైలక్షేత్రంలో వీధికుక్కల సంఖ్య రోజురోజుకు అధికం కావడం ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ వీధికుక్కల వలన పలువురు స్థానికులు అప్పుడప్పుడు కుక్కకాటుకు గురవడం జరుగుతోందన్నారు. అదేవిధంగా కోతుల బెడద కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. వీధికుక్కలు మరియు కోతుల వలన భక్తులకు కూడా ఇబ్బంది కలుగుతుందన్నారు. అందుకే ఈ సమస్య పరిష్కారానికై కనుగొనేందుకు ఆయా విభాగాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు జరిగిందన్నారు. ఈ విషయమై అందరి సూచనలు- సలహాలను పొందడం జరుగుతుందన్నారు. ఈ సమస్య పరిష్కారంలో జంతు సంక్షేమాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవడం జరుగుతుందన్నారు. వీధికుక్కలు మరియు కోతుల నియంత్రణ అనేది వాటికి ఎటువంటి హాని తలపెట్టని రీతిలోనే చేపట్టడం జరుగుతుందన్నారు. స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక పద్ధతులలో ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోబడుతాయన్నారు. త ం ు వా త సమావేశానికి విచ్చేసిన అధికారులు మాట్లాడుతూ అడవులకు దగ్గరగా ఉన్న ప్రాంతాలలో ఈ సమస్య చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. డబ్బాలపై మూతలు తెరచివుంచడం, ఇండ్ల వెలుపలివైపు పెంపుడు జంతువులకు పెట్టే ఆహారం, పండ్లు మొదలైనవాటిని బయటకు కనపడేవిధంగా పెట్టడంలాంటి వలన కోతుల బెడద ఎక్కువగా ఉంటుందన్నారు. మానవుని జీర్ణవ్యవస్థకు మరియు జంతువుల జీర్ణవ్యవస్థకు కొంత వ్యత్యాసం ఉంటుందన్నారు. ఈ కారణంగా కోతులు సహజంగా లభించే కాయలు, పండ్లు సహజమైన ఆహారమన్నారు. అయితే పలురకాలైన ఆహారాలను కోతులకు అలవాటు చేయడం వలన ఇటువంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. అదేవిధంగా ఆయా ప్రదేశాలలో చెత్తాచెదారాలు వేయడం, వ్యర్థాలు వేయడం వలన వీధి కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతాయన్నారు. అందుకే బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు లేకుండా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ కోతుల బెడద లేకుండా ఉండేందుకు మోషన్ సెన్సార్ డిటరెంట్స్ టెక్నాలజీని కూడా వినియోగించుకోవచ్చునన్నారు. వీటిలో మోషన్ సెన్సారు లైట్లు, ఆటోమెటిక్‌గా నీటిని స్ప్రే చేసే స్ప్రింకర్లను లేదా శబ్దాలు వచ్చే స్పీకర్లు ఉంటాయన్నారు. ఇవి కోతులను భయపెట్టి దూరంగా ఉంచుతాయన్నారు. వీటివలన కోతులకు ఎలాంటి హాని జరగదన్నారు. అదేవిధంగా కుక్కలకు స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ లాంటి వాటివి నియమనిబంధనలకు లోబడి చేయవలసివుంటుందన్నారు.ఈ సమావేశంలో సహాయ కార్యనిర్వహణాధికారులు బి. మల్లికార్జునరెడ్డి, జి.స్వాములు, పర్యవేక్షకులు డి. రాధాకృష్ణ, పి. రాజశేఖర్, యం. శ్రీగిరిశ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాల సభను జయప్రదం చేయండి



మన గళం బనగానపల్లె ఈనెల 29వతేదీ బనగానపల్లె పట్టణంలో జరిగే శతాబ్ది ఉత్సవాల సభను జయప్రదం చెయ్యావలసిందిగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు బుధవారం పిలుపునివ్వడం జరిగింది.బనగానపల్లె మండలసమితి సమావేశంలో జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ నెల 26న కాన్పూర్లో ఆవిర్భవించింది . 2025 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని శతజయంతి ఉత్సవాలు నిర్వహించుకోబోతున్నది నాటి నుండి నేటి వరకు దేశ సమైక్యత సమగ్రత కోసం సమరశీల పోరాటాలు చేస్తూనే ఉన్నది . దేశ స్వాతంత్రం కోసం నిర్బంధాలను, నిషేధాలను, అరెస్టులు, జైలు తుపాకి తూటాలను, ఉరికంబాలలు లెక్కచేయకుండా జనంలో జైలలో పోరాటం చేసి రవి అస్తమించని సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకుల నుండి దేశాన్ని విముక్తి చేయడంలో అగ్రభాగాలు నిలిచింది. భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం లో ఎందరో వీరుల ప్రాణ త్యాగాలు అజరామరమైనవి. బ్యాంకుల జాతీయకరణ రాజాభరణాల రద్దు, భూ సంస్కరణచట్టం సాధించింది కార్మికుల పనిగంటలు కనీస వేతన చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం,సమ చార హక్కు చట్టం,విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించింది. విద్యారంగా నిరుద్యోగ సమస్యలపై దళిత గిరిజన మహిళలు మైనారిటీల సమస్యలపై పవిత్రంగా సంస్థల పరిరక్షణ కోసం వ్యవసాయ రంగా పరిరక్షణ కోసం ఆర్థిక రాజకీయ సామాజిక న్యాయం సమగ్ర సాధన కోసం అలుపెరగని పోరాటాలు చేసిన మహా ఘనత చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ 100 సంవత్సరాల సందర్భంగా బనగానపల్లె పట్టణంలో ఈనెల 29న జరిగే సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి ,బాలకృష్ణ, మండల సమితి సభ్యులు సుబ్రహ్మణ్యం, మద్దిలేటి, ఎర్రి స్వామి ,కుళ్లాయి స్వామి ,మరియు ఏఐటీయూసీ నాయకులు రవి పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల క్లస్టర్ల అభివృద్ధిపై సదస్సు




మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ ఏ క్యాంప్ లోని ఉద్యానభవన్ లో బుధవారం ఉద్యాన పంటల క్లస్టర్ల అభివృద్ధిపై సదస్సు నిర్వహించారు. కర్నూలు, నంద్యాల జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు,ఎ గుమతి దారులు హాజరైన సదస్సులో ప్రొగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ వై. విద్యాశంకర్ మాట్లాడారు. జాతీయస్థాయిలో నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ ఈ కార్యక్రమానికి నోడల్ ఏజెన్సీ అని, రాష్ట్రస్థాయిలో ఉద్యాన శాఖ రాష్ట్ర ఉద్యాన మిషన్ ప్రాజెక్ట్ ఈ నిర్వహణ బాధ్యత వహిస్తుందన్నారు. ఎంపిక చేసిన క్లస్టర్లును అంతర్జాతీయంగా పోటీపడే విధంగా క్లస్టర్ల సమగ్ర అభివృద్ధికి పథకాలు అమలుకు ఈ క్లస్టర్ అభివృద్ధి పథకం ద్వారా సహకారం లభిస్తుందని తెలిపారు. ఈ క్లస్టర్ల సమగ్ర అభివృద్ధి మూడు దశలలో ఉంటుందన్నారు. మొదటి దశలో పంట విత్తనం మొదలు పంట కోత వరకు, రెండవ దశలో పంట కోత నుండి కోత అనంతర యాజమాన్యం ప్రాసెసింగ్ నిల్వ ప్యాకేజింగ్ లో చేపట్టే కార్యక్రమాలు, మూడవ దశలో క్లస్టర్ ఉత్పత్తులను మార్కెట్లతో అనుసంధానం చేయడం, లాజిస్టిక్ బ్రాండింగ్ వినియోగదారుల దగ్గర కు చేర్చడం అనే కార్యక్రమాలు చేపట్టడం ఉంటుందని తెలిపారు. ఈ క్లస్టర్ అభివృద్ధి పథకంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం రాయితీ మొత్తం 100శాతం గ్రాంటు రూపంలో లభిస్తుందని తెలిపారు. పంట విత్తనం మొదలు దిగుబడి వరకు రైతులకు అవసరమైన అన్ని కార్యక్రమాలకు గరిష్టంగా 40 శాతం వరకు రాయితీ, నిర్వహణ సంస్థలకు గరిష్టంగా 35-40 శాతం వరకు రాయితీ కల్పిస్తుందని తెలిపారు. ఈ పథకం కింద ప్రాజెక్ట్ నిర్వహణ సంస్థ గరిష్టంగా 100 కోట్ల ప్రాజెక్ట్ ప్రపోజల్స్ ను తయారు చేయవచ్చునని తెలిపారు. ప్రాజెక్టు నిర్వహణ సంస్థ మొత్తం ప్రాజెక్టు విలువలో కనీసం 40 శాతం రైతులకు ఆర్థిక సహాయం అందే విధంగా కార్యక్రమాలు రూపొందించి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ప్రాజెక్ట్ నిర్వహణ సంస్థలు ప్రాజెక్టు వ్యయంలో 20శాతం ఈక్విటీ పెట్టుబడి, 20శాతం కమర్షియల్ బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ ద్వారా రుణ సౌకర్యం పొందాల్సి ఉంటుందన్నారు. ప్రాజెక్టు నిర్వహణ సంస్థలు వ్యవసాయ ఉద్యాన రంగాలలో ఏదో ఒక విభాగంలో అనుభవం కలిగి ఉండాలని చెప్పారు. ప్రాజెక్టు నిర్వహణ సంస్థలకు రావలసిన నిధులు ఆర్థిక సహాయం నేరుగా నిర్వహణ సంస్థల ఖాతాలకు నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ సురక్ష పోర్టల్ ద్వారా మూడు విడతలలో ఆన్లైన్లో ప్రాజెక్టులో పొందుపరిచిన కార్యక్రమాల అమలు మేరకు 9, 18, 36 నెలలకు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. కర్నూలు జిల్లా ఉద్యాన అధికారి ఏ రాజాకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు మాట్లాడుతూ ఉద్యాన పంటల క్లస్టర్ల అభివృద్ధి కార్యక్రమము క్రింద వున్నా అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. నాబార్డ్ ఎ.జి.ఎమ్ సుబ్బా రెడ్డి మాట్లాడుతూ ఉద్యాన పంటల క్లస్టర్ల అభివృద్ధి కార్యక్రమము లో ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు,రైతు ఉత్పత్తిదారుల సంఘాలు,ఎగుమతి దారులకు సహకారము అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర క్లస్టర్ల సమగ్ర అభివృద్ధి కార్యక్రమం కన్సల్టెంట్ వైవిధ్యాశంకర్, నేషనల్ హార్టికల్చర్ బోర్డు డైరక్టర్ (నాన్ అఫీషియో) సింగం సోమశేఖర్, కర్నూల్, నంద్యాల జిల్లాల ఉద్యాన అధికారులు, రైతులు పాల్గొగారున్నారు.

# వెండి జోరు.. దెబ్బకు తారుమారైన లెక్కలు..



హైదరాబాద్ , డిసెంబర్ 24, 2025,మన గళం : ఇటీవల అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం, వెండి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. పెరుగుదలకు ఏమాత్రం బ్రేక్ పడకుండా రోజుకో కొత్త గరిష్టాన్ని నమోదు చేస్తున్నాయి. ఈ క్రమంలో బంగారంతో పోటీ పడుతూ వెండి ధరలు రికార్డు స్థాయికి చేరాయి. బంగారానికి తానే తక్కువ అన్నట్లుగా వెండి దూకుడు కొనసాగుతోంది.ప్రస్తుతం తులం బంగారం ధర ఏకంగా రూ.1.40 లక్షల మార్క్‌ను దాటింది. కేవలం మూడు రోజుల క్రితం రూ.1.34 లక్షల వద్ద ఉన్న బంగారం ధర, స్వల్పకాలంలోనే భారీగా పెరిగి ఈ స్థాయికి చేరింది. గతంలో తులం బంగారం రూ.1.47 లక్షలకు చేరి ఆల్‌టైం రికార్డు సృష్టించగా, త్వరలోనే ఆ రికార్డును కూడా అధిగమించే అవకాశాలు కనిపిస్తున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఇదే జోరు కొనసాగితే ఈ ఏడాదిలోనే లక్షన్నర మార్క్‌ను తాకే ఛాన్స్ ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ఇక బంగారాన్ని మించి వెండి ధరలు మరింత వేగంగా పెరుగుతున్నాయి. సుమారు 20 రోజుల క్రితం కిలో వెండి రూ.2 లక్షల వద్ద ఉండగా, ఇప్పుడు అది రూ.2.45 లక్షలకు చేరింది. బుధవారం ఒక్కరోజే కిలో వెండి ధర రూ.10 వేల మేర పెరగడం గమనార్హం. ఈ పెరుగుదలతో త్వరలోనే రూ.2.50 లక్షల మార్క్‌ను కూడా దాటే అవకాశముందని ట్రేడర్లు భావిస్తున్నారు.ఈ ధరల పెరుగుదలతో వెండి అంతర్జాతీయంగా అరుదైన ఘనత సాధించింది. మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా ప్రపంచంలోనే మూడో అత్యంత విలువైన అస్సెట్‌గా వెండి అవతరించింది. ప్రస్తుతం వెండి మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ 4.04 ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఈ జాబితాలో గోల్డ్ తొలి స్థానంలో కొనసాగుతుండగా, రెండో స్థానంలో ఎన్‌విడియా ఉంది. తాజాగా యాపిల్‌ను వెనక్కి నెట్టి వెండి మూడో స్థానాన్ని దక్కించుకోవడం విశేషం.గత వారం రోజుల్లోనే వెండి ధరలు దాదాపు 9 శాతం పెరిగాయి. ఈ ఏడాది మొత్తంగా చూస్తే వెండిలో పెట్టుబడి పెట్టిన వారికి సుమారు 140 శాతం వరకు రాబడి లభించినట్లు మార్కెట్ డేటా చెబుతోంది. దీంతో వెండి ప్రపంచంలోనే అత్యంత లాభదాయక పెట్టుబడుల్లో ఒకటిగా మారింది.అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించే అవకాశాలపై వార్తలు రావడం, అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు పెరగడం నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో బంగారం, వెండిపై డిమాండ్ భారీగా పెరిగింది. ముఖ్యంగా ఈటీఎఫ్‌ల రూపంలో వెండిపై పెట్టుబడులు వెల్లువలా వస్తుండటం ధరల పెరుగుదలకు మరో కారణంగా మారింది.మొత్తంగా చూస్తే వెండిపై ఇన్వెస్టర్ల ఆసక్తి రోజురోజుకీ పెరుగుతోంది. ఈ ధోరణి కొనసాగితే రానున్న రోజుల్లో వెండి ధరలు మరిన్ని రికార్డులను సృష్టించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## క్రిస్మస్: ప్రేమతో ప్రపంచాన్ని మళ్లీ మానవీయంగా మార్చే పండు

క్రిస్మస్ అనేది కేవలం ఒక మతానికి చెందిన పండుగ మాత్రమే కాదు. అది మానవ జీవితానికి అర్థాన్ని చెప్పే ఒక మహత్తర సందేశం. యేసుక్రీస్తు జన్మను స్మరించుకునే ఈ పర్వదినం, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి ఆశ, ధైర్యం, ఓదార్పును అందిస్తోంది. కాలం ఎంత మారినా, సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, మనిషి హృదయంలో ప్రేమ, ఆప్యాయత, మానవత్వం పట్ల ఉన్న అవసరం తగ్గలేదు. ఆ విలువలను మళ్లీ మన జీవితాల కేంద్రంగా నిలిపే పండుగే క్రిస్మస్.యేసుక్రీస్తు జన్మ కథను లోతుగా పరిశీలిస్తే, అది అధికారానికి, అహంకారానికి, సంపదకు వ్యతిరేకంగా నిలిచిన ఒక జీవన తత్వం. రాజభవనాల్లో కాదు, విలాసాల్లో కాదుడ పేదరికం నిండిన పశువుల పాకలో ఒక శిశువుగా జన్మించిన యేసు జీవితం మొత్తం ప్రేమ, వినయం, త్యాగానికి ప్రతిరూపంగా నిలిచింది. ఈ ప్రపంచంలో గొప్పతనం అంటే పదవులు కాదు, అధికారం కాదు, సంపద కాదుడ ఇతరుల కోసం జీవించగలగడమే నిజమైన గొప్పతనం అన్న సత్యాన్ని ఆయన జీవితం మనకు స్పష్టంగా చూపించింది.నేటి సమాజాన్ని పరిశీలిస్తే, మనుషుల మధ్య దూరం పెరుగుతోంది. కుటుంబ బంధాలు సడలిపోతున్నాయి. సంబంధాలు లాభనష్టాల లెక్కలుగా మారుతున్నాయి. మతం, కులం, భాష, ప్రాంతం పేరుతో ద్వేషం, అసహనం విస్తరిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో క్రిస్మస్ ఒక నిశ్శబ్దమైన కానీ గంభీరమైన ప్రశ్న వేస్తుంది "నీ హృదయంలో ప్రేమకు ఇంకా స్థానం ఉందా?" ఈ ప్రశ్నకు నిజాయితీగా సమాధానం చెప్పగలిగినప్పుడే క్రిస్మస్ మన జీవితాల్లోకి నిజంగా ప్రవేశిస్తుంది.చర్చిల్లో జరిగే ప్రత్యేక ప్రార్థనలు, అర్ధరాత్రి మాస్‌లు, క్యారోల్స్ మనసుకు శాంతిని ఇస్తాయి. అవి మన ఆలోచనలను ఒక క్షణం ఆపి, అంతర్ముఖంగా చూసే అవకాశం కల్పిస్తాయి. కానీ క్రిస్మస్ ఆత్మ అక్కడితో ఆగిపోదు. ఆకలితో ఉన్నవారికి ఒక భోజనం, చలిలో వణుకుతున్నవారికి ఒక దుప్పటి, ఒంటరిగా ఉన్నవారికి ఒక మాట, ఒక తోడు ఇవే క్రిస్మస్ అసలైన వేడుకలు. పేదలకు దానం చేయడం ఒక సంప్రదాయం మాత్రమే కాకుండా, సమాజంపై మనకు ఉన్న బాధ్యతగా మారాల్సిన అవసరం ఉంది.ప్రపంచం నేడు యుద్ధాలు, హింస, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, మానసిక ఒత్తిళ్లతో కుదేలవుతోంది. శాస్త్ర సాంకేతికత అద్భుతాలు సృష్టిస్తున్నా, మనసుకు మాత్రం శాంతి దొరకడం లేదు. మనిషి చేతిలో అపారమైన శక్తి ఉన్నా, ఆ శక్తిని ప్రేమకు కాకుండా విధ్వంసానికి వినియోగిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇలాంటి వేళ యేసుక్రీస్తు బోధించిన శాంతి మార్గం మరింత ప్రాసంగికంగా మారింది. ప్రతీకారానికి ప్రతీకారం కాకుండా క్షమ, ద్వేషానికి ద్వేషం కాకుండా ప్రేమ ఇవే సమాజాన్ని నిలబెట్టే మూల సూత్రాలు అని క్రిస్మస్ మళ్లీ గుర్తు చేస్తోంది.క్రిస్మస్ మనకు మరో ముఖ్యమైన పాఠాన్ని కూడా బోధిస్తుంది సేవ. మనకున్నదాంట్లో కొంతైనా ఇతరుల కోసం ఖర్చు చేయగలిగితేనే మన జీవితానికి నిజమైన అర్థం ఉంటుంది. మన ఆనందం మనతో పాటు మరొకరి ముఖంలో చిరునవ్వుగా మారితేనే అది సార్థకమవుతుంది. పండుగ అంటే మన ఇంట్లో వెలిగే దీపాలే కాదు, మరొకరి జీవితంలో వెలిగించే ఆశ దీపం కూడా.ఈ క్రిస్మస్ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమలో తాము ఒక ప్రశ్న వేసుకోవాల్సిన అవసరం ఉంది. నేను మరింత మానవీయంగా మారానా? నా చుట్టూ ఉన్న బాధను గమనిస్తున్నానా? నా మాటల్లో, నా చర్యల్లో ప్రేమ, కరుణ, సహనం కనిపిస్తున్నాయా? ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతికే ప్రయత్నమే క్రిస్మస్ అసలైన ఆత్మ.క్రిస్మస్ అంటే కేవలం కేకులు, అలంకరణలు, శుభాకాంక్షలు మాత్రమే కాదు. అది ఒక జీవన విధానం. ప్రేమను పంచడం, క్షమను అలవర్చుకోవడం, త్యాగానికి సిద్ధపడటం ఇవే యేసుక్రీస్తు మానవాళికి ఇచ్చిన శాశ్వత సందేశం. ఆ సందేశాన్ని మన జీవితాల్లో అమలు చేయగలిగితే, అదే క్రిస్మస్‌కు మనం ఇచ్చే నిజమైన గౌరవం అవుతుంది.క్రిస్మస్ అనేది కేవలం ఒక మతానికి చెందిన పండుగ మాత్రమే కాదు. అది మానవ జీవితానికి అర్థాన్ని చెప్పే ఒక మహత్తర సందేశం. యేసుక్రీస్తు జన్మను స్మరించుకునే ఈ పర్వదినం, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి ఆశ, ధైర్యం, ఓదార్పును అందిస్తోంది. కాలం ఎంత మారినా, సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, మనిషి హృదయంలో ప్రేమ, ఆప్యాయత, మానవత్వం పట్ల ఉన్న అవసరం తగ్గలేదు. ఆ విలువలను మళ్లీ మన జీవితాల కేంద్రంగా నిలిపే పండుగే క్రిస్మస్.యేసుక్రీస్తు జన్మ కథను లోతుగా పరిశీలిస్తే, అది అధికారానికి, అహంకారానికి, సంపదకు వ్యతిరేకంగా నిలిచిన ఒక జీవన తత్వం. రాజభవనాల్లో కాదు, విలాసాల్లో కాదుడ పేదరికం నిండిన పశువుల పాకలో ఒక శిశువుగా జన్మించిన యేసు జీవితం మొత్తం ప్రేమ, వినయం, త్యాగానికి ప్రతిరూపంగా నిలిచింది. ఈ ప్రపంచంలో గొప్పతనం అంటే పదవులు కాదు, అధికారం కాదు, సంపద కాదుడ ఇతరుల కోసం జీవించగలగడమే నిజమైన గొప్పతనం అన్న సత్యాన్ని ఆయన జీవితం మనకు స్పష్టంగా చూపించింది.నేటి సమాజాన్ని పరిశీలిస్తే, మనుషుల మధ్య దూరం పెరుగుతోంది. కుటుంబ బంధాలు సడలిపోతున్నాయి. సంబంధాలు లాభనష్టాల లెక్కలుగా మారుతున్నాయి. మతం, కులం, భాష, ప్రాంతం పేరుతో ద్వేషం, అసహనం విస్తరిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో క్రిస్మస్ ఒక నిశ్శబ్దమైన కానీ గంభీరమైన ప్రశ్న వేస్తుంది "నీ హృదయంలో ప్రేమకు ఇంకా స్థానం ఉందా?" ఈ ప్రశ్నకు నిజాయితీగా సమాధానం చెప్పగలిగినప్పుడే క్రిస్మస్ మన జీవితాల్లోకి నిజంగా ప్రవేశిస్తుంది.చర్చిల్లో జరిగే ప్రత్యేక ప్రార్థనలు, అర్ధరాత్రి మాస్‌లు, క్యారోల్స్ మనసుకు శాంతిని ఇస్తాయి. అవి మన ఆలోచనలను ఒక క్షణం ఆపి, అంతర్ముఖంగా చూసే అవకాశం కల్పిస్తాయి. కానీ క్రిస్మస్ ఆత్మ అక్కడితో ఆగిపోదు. ఆకలితో ఉన్నవారికి ఒక భోజనం, చలిలో వణుకుతున్నవారికి ఒక దుప్పటి, ఒంటరిగా ఉన్నవారికి ఒక మాట, ఒక తోడు ఇవే క్రిస్మస్ అసలైన వేడుకలు. పేదలకు దానం చేయడం ఒక సంప్రదాయం మాత్రమే కాకుండా, సమాజంపై మనకు ఉన్న బాధ్యతగా మారాల్సిన అవసరం ఉంది.ప్రపంచం నేడు యుద్ధాలు, హింస, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, మానసిక ఒత్తిళ్లతో కుదేలవుతోంది. శాస్త్ర సాంకేతికత అద్భుతాలు సృష్టిస్తున్నా, మనసుకు మాత్రం శాంతి దొరకడం లేదు. మనిషి చేతిలో అపారమైన శక్తి ఉన్నా, ఆ శక్తిని ప్రేమకు కాకుండా విధ్వంసానికి వినియోగిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇలాంటి వేళ యేసుక్రీస్తు బోధించిన శాంతి మార్గం మరింత ప్రాసంగికంగా మారింది. ప్రతీకారానికి ప్రతీకారం కాకుండా క్షమ, ద్వేషానికి ద్వేషం కాకుండా ప్రేమ ఇవే సమాజాన్ని నిలబెట్టే మూల సూత్రాలు అని క్రిస్మస్ మళ్లీ గుర్తు చేస్తోంది.క్రిస్మస్ మనకు మరో ముఖ్యమైన పాఠాన్ని కూడా బోధిస్తుంది సేవ.

# కురువలకు రాజకీయాలలో ప్రాధాన్యత ఇవ్వాలి

**– టీడీపీ యువ నాయకులు మంజునాథ్ గౌడ్.**

(ఆలూరు మనగళం): ఆలూరు నియోజకవర్గం, హొళగుంద మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ యువనేత మంజునాథ్ గౌడ్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో రాజకీయం ప్రభావితం చెయ్యగలగిన స్థాయిలో ఆరు లక్షల మంది కురువ కులస్తులు ఓటర్లుగా కలిగి ఉన్నామని, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మంది మన కులస్తులు ఓటర్లుగా కలిగి ఉన్నామని అన్నారు. కానీ మా కురువ కులస్తులకి జిల్లాలో ఎటువంటి నామినేటెడ్ పోస్టులో ప్రాధాన్యత కేటాయించలేదని (ఇవ్వలేదని), మొన్న కూటమి ప్రభుత్వం 25 జిల్లాలకు పార్లమెంట్ అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులను టీడీపీ అధిష్టానం ప్రకటించింది, కానీ అందులో ఒక్కరి కూడా కురువ కులస్తులు లేదని, నాటి నుంచి నేటి వరకు చూసుకుంటే కురువ కులస్తులకు ఒక ఓటు వేసే యంత్రంలా ఉపయోగించుకుంటున్నారు తప్ప ఒక మనిషిలా కూడా చూడటం లేదని మంజునాథ్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. కురువలకు రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వాలని, అప్పుడే మమే ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, అభివృద్ధి సాధించగలమని అన్నారు. మన ఆలూరు తాలూకాలో ఒకటే 65,000 మంది కురువ కులస్తులు ఓటర్లుగా కలిగి ఉన్నామని దానిని టీడీపీ అధిష్టానం దృష్టిలో పేట్టుకొని రేపు జరగబోయే గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలక్షన్లో, కాని మరియు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కురువలకు అత్యధికంగా ప్రాధాన్యత, స్థానాలను కేటాయించాలని టిడిపి అధిష్టానానికి మంజునాథ్ గౌడ్ డిమాండ్ చేశారు.



# ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు ఎమ్మెల్యే కోట్లకు ఆహ్వానం

మన గళండోన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, బేతంచెర్ల మండలంలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామ శివారులో ఉన్న ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ ఘన మద్దిలేటి స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవాల సందర్భంగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారిని దేవస్థానం కార్యనిర్వాహక అధికారి (ఈఓ) రామాంజనేయులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రీ ఘన మద్దిలేటి స్వామి దేవస్థానం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని, ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడాలని ఆకాంక్షించారు. దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, ఆలయ ప్రతినిధులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# బట్టు విద్యా సంస్థలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మన గళం దోర్నాలదోర్నాల మండలంలోని స్థానిక బట్టు విద్యా సంస్థలలో కళాశాల చైర్మన్ బట్టు రమణ రెడ్డి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి, ఒకరినొకరు తినిపించుకుంటూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దోర్నాల ఎస్సై వెంకట రమణయ్య మాట్లాడుతూ, ప్రేమ, శాంతి, త్యాగం, మానవత్వానికి చిరునామానే క్రీస్తు తత్వమని అన్నారు. క్రీస్తు బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.అనంతరం కళాశాల చైర్మన్ బట్టు రమణ రెడ్డి మాట్లాడుతూ, క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాల్సినవేనని అన్నారు. ముఖ్యంగా ఆయన బోధించిన ప్రేమ, క్షమాపణ గుణాలను ప్రతి ఒక్కరూ జీవితంలో పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బట్టు సుధాకర్ రెడ్డి, కళాశాల సిబ్బంది బెంజిమెన్, హనోక్, భాష, రిత్విక్ రెడ్డి, వైద్యులు ప్రసాద్, ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ సురేష్‌తో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక క్యాంపులు కోడుమూరు ఎమ్మార్వో నాగరాజు

మన గలము కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలోని అపరిష్కృత భూ రికార్డుల సమస్యల పరిష్కారానికి ఈనెల 26 నుంచి 31 వరకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్టు ఎమ్మార్వో నాగరాజు తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపులలో చుక్కల భూములు, నిషేధిత జాబితాలో ఉండి రిజిస్ట్రేషన్ కాకుండా ఉన్న భూములు అలాగే అడంగల్ లో ప్రభుత్వ భూములుగా నమోదయి ఉన్న పట్టా భూములకు సంబంధించిన సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన తెలిపారు. పులకుర్తి, వర్కూరు గ్రామాలలో ఈనెల 26న , ఆమడగుంట్ల, అనుగొండ గ్రామాలలో 27వ తేదీన ముడుమలగుర్తి, ఎర్రదొడ్డి గ్రామాలలో 29వ తేదీన గోరంట్ల లద్దగిరి, గ్రామాలలో 30వ తేదీన , ప్యాలకుర్తి, కోడుమూరు గ్రామాలలో 31వ తేదీన క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ క్యాంపులలో తాసిల్దారు, సంబంధిత సిబ్బంది పూర్తిస్థాయిలో పాల్గొని రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని, దరఖాస్తులను నిర్ణీత కాలవ్యవధి లో విచారించి అర్హత మేరకు సమస్యలు పరిష్కరించి సంబంధిత రైతులకు వివరణాత్మక సమాధానం లేదా తగు ఉత్తర్వులు జారీ చేయబడునని ఎమ్మార్వో పేర్కొన్నారు కావున కోడుమూరు మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చుక్కల భూములు, నిషేధిత జాబితాలో భూములను తొలగింపు, అడంగల్ సవరణల కొరకు మండలంలోని గ్రామాల ప్రజలకు కేటాయించిన తేదీలలో గ్రామాల వారిగా అర్జీలు సమర్పించి తగిన రసీదు పొందాలని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మార్వో తెలిపారు.



# నష్టాలతో ముగిసిన సూచీలు..

ముంబై డిసెంబర్ 24, 2025 మన గళం : దేశీయ షేర్ మార్కెట్లు బుధవారం నష్టాలతో ముగిశాయి. వరుసగా మూడు సెషన్ల పాటు కొనుగోళ్లకు మొగ్గు చూపిన విదేశీ మదుపర్లు ఈసారి అమ్మకాల బాట పట్టడం సూచీలపై ప్రతికూల ప్రభావం చూపింది. మంగళవారం ఒక్కరోజులోనే వారు రూ.1794 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఐటీ, ఫార్మా, ఆయిల్ రంగాల్లో లాభాల స్వీకరణ జరగడంతో పాటు అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు రావడం కూడా మార్కెట్‌ను వెనక్కి లాగింది.గత ముగింపు 85,524తో పోలిస్తే సెన్సెక్స్ ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు లాభాల్లో కదలాడిన సూచీ ఒక దశలో 200 పాయింట్లకు పైగా పెరిగి 85,738 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది. అయితే చివరి సెషన్‌లో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో 116 పాయింట్ల నష్టంతో 85,408 వద్ద ముగిసింది. అదే సమయంలో నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడి 35 పాయింట్లు కోల్పోయి 26,142 వద్ద స్థిరపడింది.సెన్సెక్స్‌లో మనప్పురం ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్, నవుమా వెల్త్, పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్, భారత్ డైనమిక్స్ షేర్లు లాభపడగా, హెచ్ఎఫ్‌సీఎల్,




బీఎస్ఈ, కోఫోర్జ్, ఐఈఎక్స్, సయింట్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 115 పాయింట్లు తగ్గింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ కూడా 364 పాయింట్లు నష్టపోయింది. విదేశీ అమ్మకాలు, రంగాల వారీ లాభాల స్వీకరణ కారణంగా మార్కెట్‌లో అప్రమత్తత కొనసాగుతోంది.

# వేతన సవరణలో జాప్యం తగదు

మనగళం, కర్నూలు సిటీ : వేతన సవరణలో జాప్యం తగదని, వెంటనే అమలు చేయాలని నాయకులు రఘుబాబు, శివనారాయణ, క్రిష్ణ, దస్తగిరి, ఆజాం బాషా, పవన్, నవీన్, సాయి, వెంకటరావు, పెన్షనర్ల సంఘం నాయకులు బాలాజీరావు, అజీజ్, ఎల్లయ్య, సూర్యనారాయణాచారి, శ్రీనివాసరావు కోరారు. నేషనల్, న్యూ ఇండియా, ఓరియెంటల్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ ఉద్యోగులు, అధికారుల సంయక్త ఫోరం జె.ఎఫ్.టి.యు పిలుపు మేరకు బుధవారం నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ డివిజనల్ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2022 ఆగుస్టు ఒకటవ తేదీనుండి ఇవ్వవలసిన వేతన సవరణ వెంటనే ఇవ్వాలని, నూతన పెన్షన్ లో 14శాతం ప్రభుత్వవాటా ఇవ్వాలని, కుటుంబ పెన్షన్ 30 శాతం చేయాలని డిమాండ్ చేశారు. ఒప్పందం కుదిరి చాలాకాలమైనా అమలు పరచడంలో జాప్యం తగదని హెచ్చరించారు. నాలగు కంపెనీల యాజమాన్యం జిప్సా పెరిగిన జీతాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 29న నాలగు కంపెనీల ప్రధాన కార్యాలయాలు, ప్రాంతీయ కార్యాలయాల వద్ద ధర్నాలు, జనవరి 5వ తేదీన సగం రోజు సిట్ ఇన్ ధర్నా, భోజన విరామ ప్రదర్శనలు, జనవరి 9వ తేదీన ఒకరోజు సమ్మెకు జాయింట్ ఫోరం పిలుపునిచ్చిందని తెలిపారు. ఉద్యోగులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (24.12.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి. ఈ ఉదయం సాక్షి గణపతిస్వామి వారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం



మనగళం శ్రీశైలం శ్రీమతి ఎ. సుధేష్ణరాణి, కర్నూలు వారు ఈ రోజు (24.12.2025) అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,000 /-లను పథకానికి అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.


# అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం



మనగళం శ్రీశైలం శ్రీ చెరుకూరి సాయి వెంకట్, గుంటూరు వారు ఈ రోజు (24.12.2025) అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,116 /-లను పథకానికి అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాద్‌కు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# మంత్రులను కలిసి, ఆలూరు టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి.

( ఆలూరు మనగళం ):ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి, బుధవారం విజయవాడలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరియు రోడ్లు మరియు భవనాలు శాఖ మంత్రి బీ.సీజనార్ధన రెడ్డి ఇరువురు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మంత్రులతో ఆలూరు నియోజకవర్గం అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని మంత్రులను కోరారు. నియోజకవర్గంలో రోడ్లు చాలా వరకు పూర్తి చేసాము. ఇంకా కొన్ని రోడ్లు వేయాల్సి ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, యువనేత సాయి దినేష్, మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు ( 24.12.2025) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.



# తప్పిపోయిన బాలుడు... తల్లిదండ్రులకు అప్పగింత

మన గళం కోడుమూరు: తప్పిపోయిన బాలుడిని అతని తల్లిదండ్రులకు కోడుమూరు పోలీసులు అప్పగించారు. కోడుమూరు ఎస్సై డి.వై స్వామి తెలిపిన వివరాల మేరకు కడిమెల్ల గ్రామమునకు చెందిన విష్ణు శివ అనే నాలుగు సంవత్సరముల బాలుడు తప్పిపోయాడు పోలీసులు పిల్లవాడిని స్టేషన్కు తీసుకొని వచ్చి అతని తల్లిదండ్రులు అయినా బోయ మల్లేశ్వరి రంగస్వామి లకు అప్పగించారు తల్లిదండ్రులు ఎంతో సంతోషపడి కోడుమూరు ఎస్సై డివై స్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు



# శ్రీ స్వామి అమ్మవారాల అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం

మనగళం శ్రీశైలం శ్రీ యన్. రామకృష్ణన్, విశాఖపట్నం వారు ఈ రోజు (24.12.2025) అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,000 /-లను పథకానికి అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి సి. హెచ్. శ్రీనివాసరెడ్డికి అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.



# సి బెళగల్ కిరాణా దుకాణాల్లో గుట్కా విక్రయం నిషేధం

మన గళం సి బెళగల్: కర్నూలు జిల్లా సి బిలగల్ మండలంలోని కంపల్ చిత్తబారు పల్లె గ్రామాల్లో కిరాణా దుకాణము టీ హోటల్ యజమానులతో సోమవారం ఎస్సై వేణుగోపాల్ రాజు సభాసవయ్యారు కిరాణా దుకాణాల్లో గుట్కా విక్రయిస్తే దుకాణాలను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు జిల్లా ఎస్పీ విక్రాల్తో పార్టీల ఆదేశాల మేరకు ఈ కార్డేజ్ సర్వే ఈ కార్డ్ సెర్ఛ్ నిర్వహించినట్లు తెలిపారు అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు



గురువారం
25 - 12 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## మెట్రో నగరాలకు పోటీగా బెజవాడ..




విజయవాడ డిసెంబర్ 24, 2025 , మనగళం : ఒకప్పుడు ఇంటికి కావాల్సిన సరుకుల జాబితాను కాగితంపై రాసుకుని దుకాణాలకు తిరిగే రోజుల నుంచి ఇప్పుడు మొబైల్‌లో ఒక్క క్లిక్‌తో అన్ని అవసరాలు ఇంటి తలుపు తడిచే స్థాయికి విజయవాడ నగరం చేరుకుంది. మారుతున్న జీవనశైలి, వేగవంతమైన డిజిటల్ సేవలు, వినియోగదారుల సౌకర్యాలపై పెరిగిన అవగాహనతో బెజవాడ వాసులు ఆన్‌లైన్ షాపింగ్‌లో మెట్రో నగరాలకు ఏమాత్రం తీసిపోని రీతిలో ముందుకు దూసుకెళ్తున్నారు. తాజాగా వెలువడిన ఒక ప్రముఖ క్విక్ కామర్స్ సంస్థ నివేదిక ఈ మార్పును స్పష్టంగా చాటిచెప్పింది.ఆంధ్రప్రదేశ్‌లో వాణిజ్య కేంద్రంగా గుర్తింపు పొందిన విజయవాడ 2025లో పూర్తిగా కొత్త షాపింగ్ సంస్కృతిని స్వీకరించింది. నిత్యవసర కూరగాయల నుంచి ఖరీదైన ఎలక్ట్రానిక్ వస్తువులు, ఫ్యాషన్ ఉత్పత్తులు, బ్యూటీ సామగ్రి వరకు అన్నీ ఆన్‌లైన్ ద్వారానే కొనుగోలు చేసే ధోరణి గణనీయంగా పెరిగింది. ఉదయం లేవగానే ఉప్పు, పప్పులు, కూరగాయలు ఆర్డర్ చేయడం నుంచి రాత్రి పడుకునేలోపు వ్యక్తిగత సంరక్షణ వస్తువులు, గ్యాడ్జెట్లు ఇంటికే తెప్పించుకోవడం ఇప్పుడు సాధారణమైపోయింది.నివేదిక ప్రకారం గత ఏడాదితో పోలిస్తే విజయవాడలో పలు విభాగాల్లో కొనుగోళ్ల వృద్ధి ఆశ్చర్యకర స్థాయిలో నమోదైంది. బ్యాగులు, వాలెట్ల కొనుగోళ్లు 538 శాతం పెరిగాయి. క్రీడలు, ఫిట్నెస్ పరికరాల విక్రయాలు 495 శాతం వృద్ధి చెందాయి. బ్యూటీ ఉత్పత్తులు, ఆభరణాల కొనుగోళ్లు 330 శాతం పెరగగా, బొమ్మల విభాగంలో 240 శాతం, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో 223 శాతం పెరుగుదల కనిపించింది. ఈ గణాంకాలు బెజవాడ వినియోగదారులు సౌకర్యంతో పాటు వైవిధ్యానికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నారని స్పష్టంగా సూచిస్తున్నాయి.రోజువారీ ఆర్డర్లలో ఉదయపు వేళల్లో నిత్యవసరాలకే ఎక్కువ డిమాండ్ కనిపిస్తోంది. ముఖ్యంగా చుక్కకూర అత్యధికంగా ఆర్డర్ అయ్యే కూరగాయగా మొదటి స్థానంలో నిలిచింది. అనంతరం ఉల్లిపాయలు, టమాటాలు నిలిచాయి. బంగాళదుంపలు, వంట నూనె వంటి సరుకుల వినియోగం కూడా గణనీయంగా పెరిగింది. తినుబండారాలు, పానీయాలు, శుభ్రపరిచే సామగ్రి వంటి ఉత్పత్తుల విషయంలో కూడా వినియోగదారుల ఆన్‌లైన్ ఆధారిత కొనుగోళ్లు భారీగా పెరిగినట్లు నివేదిక వెల్లడించింది.ప్రీమియం షాపింగ్ విషయంలోనూ విజయవాడ వెనుకబడలేదని ఈ గణాంకాలు చెబుతున్నాయి. నగరానికి చెందిన ఓ వ్యక్తి ఒక్క ఏడాదిలోనే 3.62 లక్షల రూపాయల విలువైన వస్తువులు ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసి అగ్రస్థానంలో నిలిచినట్లు వెల్లడైంది. మరో నలుగురు వినియోగదారులు 3 లక్షల రూపాయలకు పైగా ఖర్చు చేసినట్లు సమాచారం. ఇది బెజవాడ ప్రజలు ధర కన్నా నాణ్యత, సౌకర్యం, వేగవంతమైన సేవలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారన్న విషయాన్ని రుజువు చేస్తోంది.మొత్తంగా చూస్తే విజయవాడలో ఆన్‌లైన్ షాపింగ్ కేవలం సౌకర్యంగా మాత్రమే కాకుండా జీవన విధానంలో భాగంగా మారిపోయింది. ఈ వేగవంతమైన మార్పులతో బెజవాడ ఇప్పుడు రాష్ట్రంలోనే కాదు, దేశంలోని మెట్రో నగరాలతో పోటీ పడే స్థాయిలో డిజిటల్ వినియోగంలో తనదైన ముద్ర వేస్తోంది.

## ఎఫ్‌డీ వేసే ముందు ఒక్కసారి ఆలోచించండి..


హైదరాబాద్ డిసెంబర్ 24, 2025, మనగళం :.దేశంలో భద్రతకు ప్రాధాన్యం ఇచ్చే మదుపుదారులు ఎక్కువగా తమ పొదుపు సొమ్మును బ్యాంకులు, పోస్టాఫీసుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో పెట్టుబడి పెడుతున్నారు. అయితే ఎఫ్‌డీ వేయడం సురక్షితమే అయినప్పటికీ, సరైన ప్రణాళిక లేకుండా చేస్తే ఆశించినంత లాభం అందకపోయే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం వడ్డీ రేటు చూసి నిర్ణయం తీసుకోవడం కాకుండా, కాలపరిమితి, విభజన, అవసరాలు అన్నింటినీ ముందుగానే ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.ఎఫ్‌డీపై లభించే వడ్డీ ప్రధానంగా మీరు పెట్టే కాలవ్యవధిపై ఆధారపడి ఉంటుంది. తక్కువ కాలానికి డిపాజిట్ చేస్తే అవసరమైనప్పుడు డబ్బు సులభంగా చేతికి వస్తుంది. కానీ వడ్డీ మాత్రం తక్కువగా ఉంటుంది. అదే దీర్ఘకాలానికి ఎఫ్‌డీ చేస్తే వడ్డీ ఎక్కువగా లభిస్తుంది. అయితే మధ్యలో డబ్బు అవసరం అయితే బ్రేక్ చేయాల్సి రావడంతో కొంత నష్టం కలగవచ్చు. అందుకే ఒకే కాలపరిమితిని ఎంచుకోకుండా, కొంత మొత్తాన్ని తక్కువ కాలానికి, కొంత మొత్తాన్ని ఎక్కువ కాలానికి పెట్టడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల అవసరాలకు నగదు అందుతూనే, దీర్ఘకాలంలో మంచి లాభం కూడా వస్తుంది.మరో ముఖ్యమైన అంశం మొత్తం డబ్బును ఒకే ఎఫ్‌డీలో పెట్టకూడదు. ఒకే డిపాజిట్ చేస్తే మధ్యలో డబ్బు అవసరం వచ్చినప్పుడు మొత్తం ఎఫ్‌డీని బ్రేక్ చేయాల్సి వస్తుంది. దీంతో వడ్డీ నష్టం జరుగుతుంది. అందుకే డబ్బును పలు ఎఫ్‌డీలుగా విభజించి, వేర్వేరు తేదీల్లో మెచ్యూరిటీ అయ్యేలా ప్లాన్ చేసుకోవాలి. ఇలా చేస్తే ప్రతి సంవత్సరం ఒక డిపాజిట్ పూర్తవుతుంది. వడ్డీ రేట్లలో మార్పులు వచ్చినా మీ పెట్టుబడిపై ప్రభావం తక్కువగా ఉంటుంది.ఎఫ్‌డీ చేసే ముందు ఏ బ్యాంకు ఎంత వడ్డీ ఇస్తుందో తప్పకుండా పోల్చుకోవాలి. ప్రభుత్వ బ్యాంకులు సాధారణంగా స్థిరమైన కానీ కొంచెం తక్కువ వడ్డీ ఇస్తాయి. ప్రైవేట్ బ్యాంకులు, చిన్న ఆర్థిక బ్యాంకులు కొంత ఎక్కువ వడ్డీ ఇస్తుంటాయి. మొదట చూస్తే 0.5 శాతం తేడా పెద్దగా అనిపించకపోయినా, దీర్ఘకాలంలో అది పెద్ద మొత్తంగా మారుతుంది. అందుకే కనీసం 4 లేదా 5 బ్యాంకుల వడ్డీ రేట్లను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవడం లాభదాయకం.ఎఫ్‌డీ పూర్తయ్యాక వచ్చిన వడ్డీని ఖర్చు చేయకుండా మళ్లీ ప్రిన్సిపల్‌తో కలిపి కొత్త ఎఫ్‌డీ చేయడం మరో ముఖ్యమైన చిట్కా. దీనివల్ల వడ్డీ మీద వడ్డీ లభిస్తుంది. కొన్నేళ్ల తర్వాత మీ పెట్టుబడి గణనీయంగా పెరుగుతుంది. దీర్ఘకాలికంగా సంపద పెంచుకోవాలంటే ఈ విధానం ఎంతో ఉపయోగపడుతుంది.పన్ను ఆదా కూడా చాలా మందికి కీలక అంశం. ఆదాయపు పన్ను భారం ఎక్కువగా ఉన్నవారు 5 ఏళ్ల ఎఫ్‌డీని ఎంచుకుంటే మంచి ప్రయోజనం ఉంటుంది. ఈ ఎఫ్‌డీకి పన్ను మినహాయింపు లభిస్తుంది. డబ్బు సురక్షితంగా ఉండడమే కాకుండా, ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్ను కూడా తగ్గుతుంది.భద్రత కోణంలో చూస్తే, మొత్తం డబ్బును ఒకే బ్యాంకులో పెట్టకపోవడం మంచిది. వేర్వేరు బ్యాంకుల్లో డిపాజిట్లు పెట్టుకుంటే రిస్క్ తగ్గుతుంది. ప్రతి బ్యాంకులో డిపాజిట్ చేసిన మొత్తానికి రూ.5 లక్షల వరకు బీమా రక్షణ ఉంటుంది. ఏదైనా అనుకోని పరిస్థితి వచ్చినా మీ సొమ్ము భద్రంగా ఉంటుంది.మొత్తంగా చూస్తే, ఎఫ్‌డీ పెట్టుబడి సురక్షితమే అయినా సరే, ప్రణాళిక లేకుండా చేస్తే లాభం తగ్గే ప్రమాదం ఉంది. కాబట్టి ఎఫ్‌డీ వేసే ముందు ఒక్కసారి కాదు, రెండు సార్లు ఆలోచించి, సరైన ప్లాన్‌తో ముందుకు వెళ్లాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

## న్యూ ఇయర్ కానుకగా ఎస్‌బీఐ కొత్త డిపాజిట్ పథకం..




హైదరాబాద్ డిసెంబర్ 24, 2025, మనగళం : : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు శుభవార్త చెప్పింది. పెట్టుబడిదారులకు భద్రతతో పాటు స్థిరమైన ఆదాయం అందించే లక్ష్యంతో 'గ్రీన్ రూపీ టర్మ్ డిపాజిట్' పేరిట కొత్త ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని ప్రారంభించింది. తక్కువ రిస్క్‌తో మంచి వడ్డీ పొందాలనుకునే వారికి ఈ పథకం అనుకూలంగా ఉంటుందని బ్యాంకు అధికారులు తెలిపారు.ఈ కొత్త డిపాజిట్ పథకంలో భారతదేశంలో నివసించే ఖాతాదారులతో పాటు ప్రవాస భారతీయులు కూడా పెట్టుబడి పెట్టవచ్చు. డిపాజిట్ కాలపరిమితులను ప్రత్యేకంగా 3 రకాలుగా నిర్ణయించారు. 1111 రోజులు, 1777 రోజులు, 2222 రోజుల వ్యవధుల్లో ఖాతాదారులు తమకు అనుకూలమైన టెన్యూర్‌ను ఎంచుకుని డబ్బులు జమ చేయవచ్చు. ప్రస్తుతం ఎస్‌బీఐ శాఖల ద్వారా ఈ పథకంలో పెట్టుబడి పెట్టే అవకాశం ఉండగా, త్వరలో యోనో యాప్ మరియు ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా కూడా సౌకర్యం కల్పించనున్నారు.వడ్డీ రేట్ల విషయానికి వస్తే 1111 రోజుల కాలపరిమితికి 6.65 శాతం, 1777 రోజుల టెన్యూర్‌కు 6.65 శాతం వడ్డీ లభించనుంది. ఇక 2222 రోజుల దీర్ఘకాలిక డిపాజిట్‌పై 6.40 శాతం వడ్డీ అందించనున్నారు. సీనియర్ సిటిజన్లు, ఎస్‌బీఐ ఉద్యోగులు మరియు అర్హత ఉన్న ఇతర ప్రత్యేక వర్గాలకు అదనపు వడ్డీ ప్రయోజనం కూడా కల్పిస్తున్నట్లు బ్యాంకు స్పష్టం చేసింది.ఈ పథకంలోని మరో ముఖ్య ఆకర్షణ లోన్ మరియు ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యం. గ్రీన్ రూపీ టర్మ్ డిపాజిట్‌లో పెట్టుబడి పెట్టిన ఖాతాదారులు అవసరమైతే అదే డిపాజిట్‌ను గిరవుగా పెట్టుకుని రుణం పొందవచ్చు. అకస్మాత్తుగా నగదు అవసరం వచ్చినప్పుడు ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యాన్ని కూడా వినియోగించుకోవచ్చు. దీనివల్ల డిపాజిట్‌ను బ్రేక్ చేయకుండానే ఆర్థిక అవసరాలు తీర్చుకునే అవకాశం ఉంటుంది.ఈ డిపాజిట్ పథకానికి వర్తించే నిబంధనల ప్రకారం టీడీఎస్ వర్తిస్తుందని బ్యాంకు అధికారులు తెలిపారు. ఈ పథకం ద్వారా సమీకరించే నిధులను పర్యావరణ అనుకూల ప్రాజెక్టులు, పచ్చదనాన్ని పెంపొందించే అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు వెల్లడించారు. భవిష్యత్ తరాలకు మేలు చేసే కార్యక్రమాల్లో పెట్టుబడులు పెట్టాలన్న ఉద్దేశంతోనే ఈ గ్రీన్ రూపీ పథకాన్ని రూపొందించినట్లు ఎస్‌బీఐ పేర్కొంది.మొత్తంగా చూస్తే భద్రత, స్థిర ఆదాయం, అదనపు రుణ సౌకర్యాలు ఒకేచోట లభించే ఈ కొత్త డిపాజిట్ పథకం న్యూ ఇయర్ వేళ ఖాతాదారులకు మంచి అవకాశంగా మారింది. బ్యాంకింగ్ నిపుణుల అభిప్రాయం ప్రకారం దీర్ఘకాలిక పెట్టుబడులకు, రిస్క్ తీసుకోకుండా ఆదాయం పెంచుకోవాలనుకునే వారికి ఈ స్కీమ్ సరైన ఎంపికగా నిలవనుంది.

## గత నెలలో 29 లక్షల ఖాతాలకు బ్రేక్..




హైదరాబాద్ డిసెంబర్ 24, 2025, మనగళం :.స్మార్ట్‌ఫోన్ వినియోగదారుల నిత్యజీవితంలో భాగంగా మారిన వాట్సాప్‌లో దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు యాజమాన్యం కఠిన చర్యలు చేపట్టింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఖాతాలపై విస్తృత స్థాయిలో చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. గత నెలలో దేశవ్యాప్తంగా దాదాపు 29 లక్షల వాట్సాప్ ఖాతాలు, గ్రూపులను బ్లాక్ చేసినట్లు సమాచారం. తప్పుడు సమాచారం వ్యాప్తి, మోసపూరిత సందేశాలు, హానికర కంటెంట్ షేరింగ్, స్పామ్ కార్యకలాపాలు వంటి కారణాలతో ఈ ఖాతాలపై చర్యలు తీసుకున్నట్లు తెలిసింది.వాట్సాప్‌ను రోజూ కోట్లాది మంది సందేశాలు, వాయిస్ కాల్స్, వీడియో కాల్స్ కోసం వినియోగిస్తున్న నేపథ్యంలో కొందరు దీనిని దుర్వినియోగం చేస్తున్నారని యాజమాన్యం గుర్తించింది. డిజిటల్ మోసాలు, నకిలీ లింకులు, ఫేక్ వార్తలు, అక్రమ వ్యాపార ప్రకటనలు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే సందేశాలు వేగంగా విస్తరిస్తుండటంతో ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో మెటా సంస్థకు చెందిన వాట్సాప్ పర్యవేక్షణను మరింత కఠినతరం చేసింది.నవంబర్ నెలలో బ్లాక్ చేసిన ఖాతాల్లో ఎక్కువ భాగం ఆటోమేటెడ్ సిస్టమ్‌ల ద్వారా గుర్తించినవేనని సమాచారం. వినియోగదారుల ఫిర్యాదులు, అనుమానాస్పద కార్యకలాపాల విశ్లేషణ, సందేశాల పంపిణీ వేగం, ఒకే రకమైన కంటెంట్ పదే పదే షేర్ చేయడం వంటి అంశాలను ఆధారంగా తీసుకుని ఖాతాలను గుర్తించినట్లు తెలుస్తోంది. ఒక్కో నెలలో సగటున 98 లక్షల వరకు ఖాతాలను వివిధ దేశాల్లో బ్లాక్ చేస్తున్నట్లు కూడా సంస్థ పేర్కొంటోంది.గోప్యతా నిబంధనల కారణంగా బ్లాక్ అయిన ఖాతాల పూర్తి వివరాలను యాజమాన్యం వెల్లడించడం లేదు. అయితే, నేరాలకు సంబంధించిన అంశాలు ఉన్నప్పుడు మాత్రమే సంబంధిత అధికారులకు పరిమిత సమాచారం అందిస్తున్నట్లు చెబుతోంది. డిజిటల్ అరెస్టు పేరుతో మోసాలు, బ్యాంక్ అధికారులమంటూ మభ్యపెట్టే కాల్స్, లింకుల ద్వారా డేటా చోరీ వంటి ఘటనలు పెరుగుతుండటంతో ఈ చర్యలు తప్పనిసరయ్యాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.వాట్సాప్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకుండా, తెలియని నంబర్ల నుంచి వచ్చే సందేశాలను రిపోర్ట్ చేయాలని యాజమాన్యం సూచిస్తోంది. నిబంధనలకు లోబడి బాధ్యతాయుతంగా వినియోగిస్తేనే ఖాతా సురక్షితంగా ఉంటుందని స్పష్టం చేసింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి పగడ్బందీ చర్యలు కొనసాగుతాయని, డిజిటల్ భద్రతే ప్రధాన లక్ష్యమని వాట్సాప్ యాజమాన్యం తెలిపింది.

## వినియోగంలోకి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ విద్యుత్ సాంకేతికత




విజయవాడ డిసెంబర్ 24, 2025 , మనగళం : రాష్ట్ర విద్యుత్ రంగంలో సరికొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ విద్యుత్ సాంకేతికతను వినియోగంలోకి తీసుకురానున్నట్లు ఇంధన శాఖ ప్రకటించింది. సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్టులతో పాటు ఇప్పుడు ఆధునిక బ్యాటరీ స్టోరేజ్ విధానాన్ని కూడా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 2,000 మెగావాట్ అవర్ సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఇందులో 1,000 మెగావాట్ల సామర్థ్యం గల యూనిట్ల ద్వారా ఉదయం, సాయంత్రం పీక్ డిమాండ్ సమయంలో రెండు గంటల చొప్పున విద్యుత్‌ను నిల్వ చేసి వినియోగించుకునేలా ప్రణాళిక రూపొందించారు.ఈ ప్రాజెక్టులకు సంబంధించి మెగావాట్కు నెలకు సగటున రూ.1,58,575 చొప్పున అతి తక్కువ ధరను గుత్తేదారులు కోట్ చేసినట్లు ఇంధన శాఖ వెల్లడించింది. రాష్ట్రంలోని ఏడు ప్రాంతాల్లో ఈ బ్యాటరీ స్టోరేజ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఒకసారి ఏర్పాటైన తర్వాత ఈ ప్రాజెక్టులు 12 ఏళ్ల పాటు నిరంతర సేవలు అందించనున్నాయి. బ్యాటరీల ద్వారా నిల్వ చేసే విద్యుత్‌లో సుమారు 95 శాతం సామర్థ్యం వినియోగానికి అందుబాటులో ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ సాంకేతికత అమలుతో పీక్ డిమాండ్ సమయంలో యూనిట్ విద్యుత్ ధర గణనీయంగా తగ్గనుంది. ప్రస్తుతం పీక్ సమయాల్లో డిస్కంలు బహిరంగ మార్కెట్ నుంచి యూనిట్‌కు సగటున రూ.10 చొప్పున విద్యుత్‌ను కొనుగోలు చేయాల్సి వస్తోంది. దీంతో విద్యుత్ కొనుగోలు వ్యయం పెరిగి వినియోగదారులపై ట్రూఅప్ రూపంలో భారం పడుతోంది. బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా మాత్రం పీక్ డిమాండ్ సమయంలో యూనిట్ విద్యుత్ కేవలం రూ.4.38కే లభిస్తుందని అధికారులు తెలిపారు.యూనిట్ విద్యుత్‌ను నిల్వ చేయడానికి సగటున రూ.1.68 మాత్రమే ఖర్చవుతుందని ఇంధన శాఖ లెక్కలు తేల్చింది. పోల్చితే, జాతీయ జలవిద్యుత్ సంస్థ నిర్వహిస్తున్న బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుల్లో యూనిట్ విద్యుత్ నిల్వకు రూ.2.15 వరకు ఖర్చవుతోందని నిపుణులు చెబుతున్నారు. ఈ లెక్కన రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న 1,000 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టు ద్వారా 12 ఏళ్ల కాలంలో సుమారు రూ.910 కోట్ల వరకు ఆదా అవుతుందని అధికారులు అంచనా వేశారు.ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం ఉదయం పీక్ డిమాండ్ సమయంలో రెండు గంటలు, సాయంత్రం పీక్ డిమాండ్ వేళల్లో మరో రెండు గంటల పాటు బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్‌ను వినియోగించనున్నారు. దీనివల్ల ఖరీదైన బహిరంగ మార్కెట్ కొనుగోళ్ల అవసరం తగ్గి, డిస్కంల ఆర్థిక భారం తక్కువయ్యే అవకాశం ఉంది. బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టులకు యూనిట్‌కు స్థిర ఛార్జీలుగా రూ.1.68, విద్యుత్ కొనుగోలుకు రూ.2.70 చొప్పున డిస్కంలు చెల్లించనున్నాయి. ఈ విద్యుత్ ప్రధానంగా మైలవరం సౌర విద్యుత్ ప్రాజెక్టు ద్వారా అందనుంది.ఇప్పటివరకు రాష్ట్రంలో సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులే ప్రధానంగా ఉండగా, ఇప్పుడు బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్టులు కూడా చేరడం ద్వారా విద్యుత్ రంగంలో సాంకేతికంగా మరో ముందడుగు పడనుంది. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా వెయ్యి మెగావాట్ల నిల్వ సామర్థ్యంతో ఈ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. నాలుగు ప్రధాన ప్రాంతాల్లో ఈ యూనిట్లను నెలకొల్పి, భవిష్యత్‌లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థంగా ఎదుర్కొనే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక



# వినియోగదారుల హక్కులపై అవగాహన ఉండాలి

– జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్





మనగళం, కర్నూలు సిటీ : వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని కేవిఆర్ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం%-%2025 సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించిన వినియోగదారుల వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి జేసీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వినియోగదారుల ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ డిసెంబర్ 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా జాతీయ వినియోగదారుల వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. నాణ్యమైన వస్తువులు, సరైన సేవలను పొందడం ప్రతి వినియోగదారుడి హక్కు అని తెలిపారు. లోపభూయిష్టమైన వస్తువులు, నాణ్యతలేని సేవలు అందించిన సందర్భాలలో వినియోగదారుల పరిరక్షణ చట్టం%-%2019 ప్రకారం సంబంధిత వినియోగదారుల ఫోరమ్‌లను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ కొనుగోళ్లు, డిజిటల్ లావాదేవీలు విస్తృతంగా జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వినియోగదారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు సంబంధించిన బిల్లులు, రసీదులు, వారంటీ కార్డులు తప్పనిసరిగా భద్రపరచుకోవాలన్నారు. తప్పుడు ప్రకటనలు, ఆకర్షణీయ ఆఫర్లు, మోసపూరిత వ్యాపార విధానాల పట్ల జాగ్రత్తగా ఉండాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు చర్యలు చేపడుతున్నాయని, వాటిని ప్రజలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. విద్యాసంస్థల ద్వారా వినియోగదారుల దినోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల యువతలో అవగాహన మరింత పెరుగుతుందని, భవిష్యత్‌లో బాధ్యతాయుత వినియోగదారులుగా వారు ఎదుగుతారని పేర్కొన్నారు. అనంతరం వినియోగదారుల హక్కులపై నిర్వహించిన వ్యాస రచన, ప్రశ్నోత్తర, పరీక్షా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జేసీ బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి ఎం. రాజా రఘువీర్, డిఎం సివిల్ సప్లై వెంకట రాముడు, జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యులు నజ్మా కౌసర్, నారాయణ రెడ్డి, రీజనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ లాలేప్ప, తూనికల శాఖ డిప్యూటీ కంట్రోలర్ దయాకర్ రెడ్డి, అసిస్టెంట్ కంట్రోలర్ ఫుడ్ సేఫ్టీ కూర్మనాయక్, అసిస్టెంట్ కమిషనర్ కమిషన్ టాక్స్ కైక, జిల్లా సైన్స్ అధికారి రంగమ్మ, జిల్లా కార్యదర్శి వినియోగదారుల రక్షణ మండలి శివ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వీబీజీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలి

– మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి
– రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం




మనగళం, కర్నూలు సిటీ : వీబీజీ రామ్ జీ పథకాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని రాజకీయ పార్టీలు పార్టీలు, ప్రజా సంఘాలు ప్రతినిధులు రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ మేరకు బుధవారం నగరంలోని కార్మిక కర్షక భవనంలో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి సీపీఎం జిల్లా నాయకులు పీఎస్ రాధాక్రిష్ణ అధ్యక్షత వహించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు, ఎస్ యు సి ఐ నాయకులు నాగన్న, వైసీపీ నాయకులు రాఘవేంద్ర నాయుడు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి నారాయణ, ఏ ఐ టీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎండి ఆనందబాబు, సీఐటీయూ జిల్లా నాయకులు ఎం గోపాల్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ సి గురు శేఖర్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర, సీపీఐ నగర సహాయ కార్యదర్శి జి చంద్రశేఖర్, సీపీఎం నగర కార్యదర్శులు టి రాముడు, ఎం రాజశేఖర్ రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. 2005లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా నార్పల మండలం బంటుపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని వామపక్ష పార్టీల మద్దతుతో ఏర్పడిన నాటి యూపీఏ ప్రభుత్వం ప్రారంభించిందని గుర్తు చేశారు. సరిగ్గా 20 సంవత్సరాల తర్వాత మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని, రద్దుచేసి విబి జి రామ్ జి స్కీముగా మార్పు చేసి గ్రామీణ పేదలకు, బడుగు బలహీన వర్గాల వారికి పట్టెడన్నం పెట్టే చట్టాన్ని రద్దు చేయడం దుర్మార్గమని వారు విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి, రైతుల అభివృద్ధి కొంతమేర జరిగిందన్నారు. పేదల వలసలు తగ్గాయని, కరోనా కాలంలో రైతులకు కూలీలకు పేద ధనిక అని తేడా లేకుండా అందర్నీ ఆదుకున్న చట్టం ఉపాధి హామీ చట్టం అని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా పెట్టుబడి దారులు, కార్పొరేట్లకు ఊడిగం చేసే విధంగా వ్యవహరిస్తుందని వారు విమర్శించారు. 125 రోజుల పని దినాలు కల్పిస్తామంటూ తప్పుడు ప్రచారం చేసి 90 శాతం ఇచ్చే నిధులను 60% కుదించారని, మహాత్మా గాంధీ పేరును తొలగించి మహాత్మా గాంధీని హత్య చేసిన నాథు రాం గాడ్సే పేరు కలిసేలాగా చేశారని ఆరోపించారు. అయితే రామరాజ్యం కావాలని కలలు కన్న మహాత్మా గాంధీ... అందుకే రామ్ అనే పేరు కలిసేలాగా చేర్చామని కేంద్రం పెద్దలు చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని, వి బి జి రాంజీని రద్దు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించారు. జనవరిలో రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకునే దాకా పోరాటం కొనసాగిస్తామని వారు తెలియజేశారు. కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ, ఎస్ యూసీఐ, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, వైసీపీ, రైతు, వ్యవసాయ, యువజన, వృత్తిదారుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

– కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




మనగళం, కర్నూలు క్రైం : క్రిస్మస్, న్యూ ఇయర్ నేపథ్యంలో భద్రతకు సంబంధించిన అంశాల పై కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. డిసెంబర్ 31 వేడుకల్లో ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్, ఆకస్మిక తనిఖీలతోపాటు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు. వేడుకల నేపథ్యంలో కొందరు ఆకతాయిలు రోడ్లపై హంగామా చేసి ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదన్నారు. న్యూ ఇయర్ స్వాగతపు వేడుకలను ఆనందంగా జరుపుకోవాలన్నారు. మద్యం సేవించి అత్యుత్సాహంతో హద్దు మీరి, చట్టపరమైన కష్టాలను తెచ్చుకోవద్దన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహిం చుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, ర్యాష్ డ్రైవింగ్ , రాంగ్ రూట్ డ్రైవింగ్, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలు నడపడం చేస్తూ శబ్ధ కాలుష్యం చేసే వారి పై కఠినంగా వ్యవహరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే యువకులను హెల్మెట్ లేకుండా బయటకు పంపించరాదని, లైసెన్సులు లేని మైనర్లకు వాహనాలు ఇచ్చి బయటకు పంపించి తల్లిదండ్రులు ఇబ్బందులు పడవద్దన్నారు. రహదారి భద్రత నిబంధనలు ఉల్లంఘించి రోడ్డు ప్రమాదాల బారిన పడవద్దన్నారు. ఆయా కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలు హాస్టల్స్ లలో ఉంటున్న విద్యార్థుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీసు అధికారులకు, జిల్లా ప్రజలకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఆనందంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని, చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు.

# సుపరిపాలన దినోత్సవం: మాటల్లో కాదు, పాలనలో కనిపించాల్సిన ప్రజాస్వామ్యం

మనగళం, డెస్క్, :సుపరిపాలన దినోత్సవం అనేది కేవలం ఒక స్మరణ దినం మాత్రమే కాదు. అది భారత ప్రజాస్వామ్యానికి ఒక అద్దం. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న సుపరిపాలన దినోత్సవాన్ని పాటించడం వెనుక ఒక స్పష్టమైన ఉద్దేశం ఉంది. పాలన అంటే అధికారం కాదు, బాధ్యత. ప్రభుత్వం అంటే పాలకులు కాదు, ప్రజలకు సేవ చేసే వ్యవస్థ. ఈ మౌలిక సత్యాన్ని దేశానికి గుర్తు చేసే రోజే సుపరిపాలన దినోత్సవం.అటల్ బిహారీ వాజపేయి భారత రాజకీయాల్లో ఒక ప్రత్యేక అధ్యాయం. రాజకీయ విభేదాలు ఉన్నా, వ్యక్తిగత ద్వేషాలు లేని నాయకత్వానికి ఆయన ప్రతీకగా నిలిచారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి వ్యవహరించారు. పాలనలో పారదర్శకత, నిర్ణయాలలో బాధ్యత, ప్రజల పట్ల గౌరవం ఇవే సుపరిపాలనకు ఆయన నిర్ధారించిన ప్రమాణాలు. అందుకే ఆయన జయంతిని సుపరిపాలన దినోత్సవంగా జరపడం ఒకార్థక నిర్ణయంగా నిలుస్తోంది.సుపరిపాలన అంటే ఏమిటి అనే ప్రశ్నకు సమాధానం కేవలం ఫైళ్లలో లేదా విధాన పత్రాల్లో ఉండదు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందుతున్నాయా? నిర్ణయాలు ప్రజల జీవితాలను మెరుగుపరుస్తున్నాయా? అవినీతి లేకుండా వ్యవస్థ పనిచేస్తుందా? అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉందా? ఈ ప్రశ్నలకు సానుకూల సమాధానాలే సుపరిపాలనకు అసలైన కొలమానం.నేటి భారతదేశాన్ని చూస్తే, పాలనపై ప్రజల ఆశలు పెరుగుతున్నాయి. అభివృద్ధి కావాలి, కానీ న్యాయం కూడా కావాలి. వేగం కావాలి, కానీ పారదర్శకత కూడా కావాలి. సంక్షేమం కావాలి, కానీ లబ్ధిదారులకు గౌరవం కూడా కావాలి. ఈ సమతుల్యతను సాధించగలిగితేనే సుపరిపాలన సాధ్యమవుతుంది. లేకపోతే పాలన ఒక యాంత్రిక ప్రక్రియగా మారి, ప్రజలతో ప్రభుత్వానికి మధ్య దూరం పెరుగుతుంది.సాంకేతికత పాలనను సులభతరం చేసినా, మానవ స్పర్శను భర్తీ చేయలేను. ఆన్లైన్ సేవలు, డిజిటల్ వ్యవస్థలు అవసరమే. కానీ చివరకు ఒక సాధారణ పౌరుడు ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినప్పుడు గౌరవంగా మాట్లాడే అధికారి, సమస్యను వినే మనసు, పరిష్కారం చూపే చిత్తశుద్ధి ఇవే సుపరిపాలనకు ప్రాణం. పాలనలో మానవత్వం లేకపోతే, అత్యుత్తమ విధానాలూ అర్థం లేనివిగా మారతాయి.సుపరిపాలన దినోత్సవం మరో ముఖ్యమైన విషయాన్ని గుర్తు చేస్తుంది. పాలనకు ప్రభుత్వం మాత్రమే బాధ్యత కాదు. ప్రజలూ బాధ్యత వహించాలి. చట్టాలను గౌరవించడం, అవినీతికి తావివ్వకపోవడం, ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల విశ్వాసం ఉంచడం ఇవన్నీ మంచి పాలనకు అవసరమైన అంశాలు. ప్రభుత్వంప్రజలు కలిసి నడిచినప్పుడే సుపరిపాలన సాధ్యమవుతుంది.ఈ రోజున ప్రభుత్వ శాఖలు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. మన నిర్ణయాలు నిజంగా ప్రజల జీవితాల్లో మార్పు తెస్తున్నాయా? చివరి వ్యక్తికి కూడా న్యాయం అందుతోందా? పాలనలో గర్వం పెరుగుతోందా, లేక సేవా భావం పెరుగుతోందా? ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతకడమే సుపరిపాలన దినోత్సవానికి నిజమైన అర్థం.సుపరిపాలన దినోత్సవం ఒక రోజు కార్యక్రమంగా ముగిసిపోవద్దు. అది ఏడాది పొడవునా కొనసాగాల్సిన ఆలోచనగా మారాలి. పారదర్శకత, బాధ్యత, ప్రజాసేవ ఇవి నినాదాలుగా కాకుండా, రోజువారీ పాలనలో కనిపించినప్పుడే అటల్ బిహారీ వాజపేయి కలగన్న పాలనా దృక్పథానికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుంది.

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP.
Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.